
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 10, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 11 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## ఢిల్లీ రాజకీయాల్లోకి నితీశ్ కుమార్.. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం





మార్చి 16న రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన నితీశ్,

1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నితీశ్..

తాజా పరిణామంతో బీహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలు

## పశ్చిమబెంగాల్‌లో బీజేపీ మేనిఫెస్టో విడుదల




కోల్‌కాతా: పశ్చిమబెంగాల్‌లో మహిళలు, యువత లక్ష్యంగా బీజేపీ తన మేనిఫెస్టో విడుదల చేసింది. పలు వర్గాలను ఆకట్టుకునేలా బీజేపీ హామీలు ఇచ్చింది. ఇంటికి పెద్దగా ఉన్న మహిళకు నెలకు రూ.3 వేలు ఆర్థిక ప్రోత్సాహకం ప్రకటించింది. ప్రభుత్వ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. మేనిఫెస్టోను విడుదల చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు.

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు

## బీఆర్ఎస్ ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి..

# తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని వ్యాఖ్య

- ★ భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు
- ★ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- ★ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా ఐదు వందల రూపాయల బోనస్




హైదరాబాద్: తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాజకీయ విమర్శల విషయంలో మంత్రి పొంగులేటి మరింత ఘాటుగా స్పందిస్తూ, తమకు అంటిన బురదను అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం
- సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు
- మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం
- ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చ
- జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం

# సీడబ్ల్యూసీలో పార్లమెంటు వ్యూహాలపై అగ్ర నేతల చర్చ




ఢిల్లీ,: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ సమావేశంలో సమాలోచనలు చేసింది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్‌ఖుర్షీద్,అంబికాసోనీ,సచిన్ పైలట్, భూపేశ్, బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు.

## మహిళా రిజర్వేషన్లపై బీజేపీ 'మాస్టర్ ప్లాన్'.. పార్లమెంటు బిల్లుకు ముందే దేశవ్యాప్త ప్రచారం!

ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళ బిల్లు చర్చకు రానుంది

ఢిల్లీ, : ఢిల్లీ వేదికగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దశాబ్దాలుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీనిని ఒక చారిత్రాత్మక విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. భారత రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు




## గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు




## బట్టల దుకాణాల్లో రహస్య కెమెరాలకు చెక్.. రంగంలోకి షీ నేత్ర టీమ్స్..




హైదరాబాద్‌లో మహిళల భద్రతే లక్ష్యంగా షీ నేత్ర టీమ్స్‌ను ఆయన ప్రారంభం


భాగ్యనగరంలో 7 జోన్లకు 7 ప్రత్యేక షీ నేత్ర టీమ్స్‌ను ఏర్పాటు

గరవ్యాప్తంగా హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు వంటి ప్రదేశాల్లో రహస్య కెమెరాలపై ఉక్కుపాదం

షీ టీమ్స్‌తో సమన్వయం కోసం నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచన

హైదరాబాద్: పబ్లిక్, ప్రైవేట్ ప్రదేశాల్లో రహస్య కెమెరాలతో మహిళలను చిత్రీకరించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అందుకోసం 'షీ నేత్ర టీమ్స్'ను రంగంలోకి దింపినట్లు ఆయన వెల్లడించారు. హైదరాబాద్‌లో మహిళల భద్రతే లక్ష్యంగా షీ నేత్ర టీమ్స్‌ను ఆయన ప్రారంభించారు. భాగ్యనగరంలో 7 జోన్లకు

## తమిళనాడు తెలుగు యువశక్తి కీలక నిర్ణయం




చెన్నై: తమిళనాడులో నివసిస్తున్న తెలుగు ప్రజల హక్కులు, గౌరవం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తమిళనాడు తెలుగు యువశక్తి సంస్థ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో కీలక రాజకీయ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా తమిళనాడులో తెలుగు ప్రజల సమగ్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని,

# అమరావతిలో క్వాంటం నవశకం..

### ఏప్రిల్ 14న దేశంలోనే తొలి టెస్ట్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- ★ రాజధాని అమరావతికి కీలక స్థానం కల్పించే దిశగా మరో చరిత్రాత్మక అడుగు
- ★ మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు
- ★ క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు
- ★ దేశంలో క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ కేంద్రాన్ని కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్




అమరావతి: ప్రపంచ సాంకేతిక పటంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా రాజధాని అమరావతికి కీలక స్థానం కల్పించే దిశగా మరో చరిత్రాత్మక అడుగు పడుతోంది. నవశకం టెక్నాలజీ అయిన క్వాంటం కంప్యూటింగ్ రంగంలో దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన స్వదేశీ క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ 14న ప్రారంభించనున్నారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ ఫెసిలిటీ అందుబాటులోకి రావడంతో, దేశంలో క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ కేంద్రాన్ని కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుంది. గన్నవరంలోని మేధా టవర్స్‌లో 'అమరావతి 1క్యూవ్' పేరుతో, రాజధాని పరిధిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'అమరావతి 1ఎస్' పేరుతో రెండు అత్యాధునిక క్వాంటం టెస్ట్ బెడ్స్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ముఖ్యంగా ఎస్ఆర్ఎం వర్సిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీని విద్యార్థులు, పరిశోధకుల కోసం 'ఓపెన్ యాక్సెస్' ప్రాతిపదికన అందుబాటులో ఉంచనున్నారు. దీని ద్వారా వారు క్వాంటం కంప్యూటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, పరిశోధనలు చేసేందుకు వీలు కలుగుతుంది. మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నారు.

# వైసీపీ నేతలది గుంట నక్కల రాజకీయం - కేంద్ర మంత్రి రామ్మోహన్




శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారితమని, జిల్లా ప్రజలకు సాగునీటి భద్రత కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వంశధార నీటిని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాలని పూనుకున్నట్లు ఆయన చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాకుళంలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేశారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. 2010లో వంశధార ట్రైబ్యునల్ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి నేరడి బ్యారేజ్ విషయంలో ఒడిశాతో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

నేరడి బ్యారేజ్ సమస్యకు చెక్..

2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేరడి బ్యారేజ్ సమస్యపై దృష్టి పెట్టామని ఈ సందర్భంగా రామ్మోహన్ చెప్పుకొచ్చారు. ఒడిశాలోనూ బీజేపీ ప్రభుత్వం రావటంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత జిల్లా అభివృద్ధికే అని రామ్మోహన్ స్పష్టం చేశారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబు వివక్ష: అనంతపురం జిల్లా వైసీపీ నేతల ధ్వజం




రాయలసీమపై చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు

రాయలసీమకు దక్కాల్సిన న్యాయమైన నీటి వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తాం

రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చులకన భావం

# ఢిల్లీ రాజకీయాల్లోకి నితీశ్ కుమార్..
# రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం

ఢిల్లీ: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపు తీసుకున్నారు. ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ పరిణామంతో ఆయన ఇక జాతీయ రాజకీయాలకే పరిమితం కానున్నట్లు స్పష్టమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు నితీశ్ స్వయంగా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకారంతో నితీశ్ కుమార్ తన ఖాతాలో ఓ అరుదైన ఘనతను చేర్చుకున్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, లోక్‌సభ, రాజ్యసభ.. ఇలా నాలుగు చట్టసభల్లోనూ సభ్యుడిగా పనిచేసిన కొద్దిమంది నేతల జాబితాలో ఆయన చేరారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఆయన గురువారమే ఢిల్లీకి చేరుకున్నారు. మార్చి 16న రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన నితీశ్, మార్చి 30న తన శాసనమండలి సభ్యత్వానికి (ఎమ్మెల్సీ) రాజీనామా చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవి నుంచి కూడా తప్పుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఢిల్లీలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. "బీహార్‌లో చాలా పనులు చేశాను. ఇక ఇక్కడే (ఢిల్లీ) ఉండి సేవ చేయాలని భావిస్తున్నాను. మూడు నాలుగు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తాను. కొత్త ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యతలు చేపడతారు" అని స్పష్టం చేశారు. 2005 నవంబర్‌లో ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నితీశ్ కుమార్ అసెంబ్లీకి పోటీ చేయకుండా, శాసనమండలి సభ్యుడిగానే కొనసాగుతున్నారు. 2006 నుంచి వరుసగా నాలుగుసార్లు ఆయన ఎమ్మెల్సీగా పనిచేశారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నితీశ్, ఆ తర్వాత లోక్‌సభ ఎంపీగా కూడా సేవలందించారు. తాజా పరిణామంతో బీహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలుకానున్నాయి.

## పశ్చిమబెంగాల్‌లో బీజేపీ మేనిఫెస్టో విడుదల

మొదటి పేజీ తరువాయి

మేనిఫెస్టోను విడుదల చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. 15 ఏళ్ల మమతా బెనర్జీ పాలనపై ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారన్నా అమిత్ షా.. బెంగాల్‌లో చీకటి పాలన ముగుస్తుందన్నారు. వికసిత్ బెంగాల్ రోడ్‌మ్యాప్‌ను మేనిఫెస్టోలో పెట్టాం. పేదలకు ఆయుష్మాన్ భారత్ స్కీమ్ అమలు చేస్తామన్న అమిత్ షా.. రైతుల సంక్షేమం, యువత ఉపాధి అవకాశాలపై కీలక హామీలు ఇచ్చారు. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లో యూసీసీ అమలు చేస్తామని తెలిపారు. భయం లేని బెంగాల్.. పునర్నిర్మాణమే తమ లక్ష్యం అన్న అమిత్ షా.. బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చొరబాటుదారుల ఏరివేత.. 7వ పే కమిషన్ అమలు చేస్తామని తెలిపారు. "ఆరు నెలల్లో ఉమ్మడి పౌరస్మృతి అమలు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు డీఏ చెల్లింపులు. మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్. రాజకీయ హింస కేసులపై ముమ్మర దర్యాప్తు. బంగ్లాదేశ్ సరిహద్దులో ఫెన్సింగ్ కోసం భూముల కేటాయింపు. ఆవుల స్మగ్లింగ్ నిలిపివేస్తాం. దుర్గా సురక్ష స్క్వాడ్ ఏర్పాటు" చేస్తామని అమిత్ షా తెలిపారు.

## టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం

మొదటి పేజీ తరువాయి

తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల బకాయిలను రాబోయే నెలల్లో సప్లిమెంటరీ బిల్లుల ద్వారా విడతలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా అదనంగా రూ.2.82 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఏటా జనవరి, జులై నెలల్లో డీఏను సవరిస్తారు. గత ఏడాది జులైలో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచింది. తాజాగా మరోసారి డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగి, సంస్థ ఆదాయం వృద్ధి చెందింది. గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ఆర్టీసీ సుమారు రూ.954 కోట్ల నిర్వహణ లాభాన్ని ఆర్జించింది. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తుండటంతో సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. ఇదే సమయంలో కొత్త బస్సులను కొనుగోలు చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా లాభాలను మరింత పెంచుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికలు రచిస్తోంది.

## బీఆర్ఎస్ ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి..
### - తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాజకీయ విమర్శల విషయంలో మంత్రి పొంగులేటి మరింత ఘాటుగా స్పందిస్తూ, తమకు అంటిన బురదను అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా, కారుకూతలు కూసినా ఈ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని, ప్రతిపక్షాల తాటాకు చప్పుళ్లకు తాము బెదిరే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో నూతనంగా నిర్మించిన గోదాము ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం సేకరించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ. 12,000 అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు దానిని బంగాళాఖాతంలో కలిపి, పారదర్శకమైన 'భూ భారతి' విధానాన్ని తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఎనభై వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్నామని, పండించిన సన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించకుండా రేషన్ ద్వారా రాష్ట్రంలోని పేదలకు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సీపీ సునీల్ దత్ మరియు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా
## - కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరాభివృద్ధి ముసుగులో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానంగా హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను విక్రయానికి పెట్టారని, అయితే ఆ నిధులను నగర అభివృద్ధికి వెచ్చించకుండా దారి మళ్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా స్వయంగా ముఖ్యమంత్రే ఉన్నారని గుర్తు చేస్తూ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆయన అనుచరుల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. ముఖ్యంగా టెండర్ల ప్రక్రియలో నిబంధనలను తుంగలో తొక్కారని కవిత ఆరోపించారు. గతంలో నామినేషన్ పద్ధతిలో జరిగిన పనుల కంటే, రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సుమారు 1,140 కోట్ల రూపాయల కాంట్రాక్టులను అదే పద్ధతిలో అప్పగించారని, ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. పారదర్శకమైన టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికొట్టి, కేవలం అవినీతి కోసమే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో సరికొత్త నాటకాలకు తెరలేపారని విమర్శించారు. జీహెచ్ఎంసీ పాలన ప్రస్తుతం 'గుంపు మేస్త్రి' చేతుల్లో చిక్కి మహా అవినీతికి నిలయంగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో గతంలో సిట్ వేయించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు అదే కాంట్రాక్టును ఎలా కొనసాగిస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

## బట్టల దుకాణాల్లో రహస్య కెమెరాలకు చెక్..
# రంగంలోకి షీ నేత్ర టీమ్స్..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్‌లో మహిళల భద్రతే లక్ష్యంగా షీ నేత్ర టీమ్స్‌ను ఆయన ప్రారంభించారు. భాగ్యనగరంలో 7 జోన్లకు 7 ప్రత్యేక షీ నేత్ర టీమ్స్‌ను ఏర్పాటు చేశారు సీపీ సజ్జనార్. ఆయన తన చేతుల మీదుగా ఆయా బృందాలకు కెమెరా డిటెక్టర్ల అందజేశారు. మహిళల ఆత్మగౌరవం, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే రహస్య కెమెరాల గుట్టును ఈ బృందాలు రట్టు చేయనున్నాయి. నగరవ్యాప్తంగా హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు వంటి ప్రదేశాల్లో రహస్య కెమెరాలపై ఉక్కుపాదం మోపనున్నాయి. ముఖ్యంగా బట్టల దుకాణాల్లోని ట్రయల్ రూమ్స్, ప్రైవేట్ ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు చేయనున్నారు. ఇకపై అత్యాధునిక కెమెరా డిటెక్టర్లతో ఆకస్మిక సోదాలు నిర్వహించనున్నారు. ఈ బృందాల ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన సీపీ సజ్జనార్.. బట్టల దుకాణాలు, హోటళ్లు, హాస్టళ్లు, మాల్స్ వంటి ప్రాంతాల్లో ఆడవారి భద్రత ఆయా సంస్థల యాజమాన్యాలదే అని తేల్చిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే సంస్థలు, సిబ్బందిని బ్లాక్‌లిస్టులో పెట్టే విధంగా చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రతి సంస్థలో కస్టమర్ సేఫ్టీ ఇన్‌ఛార్జ్ నియామకం తప్పనిసరని ఆదేశాలిచ్చారు. షీ టీమ్స్‌తో సమన్వయం కోసం నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీపీ సజ్జనార్ చెప్పారు.

## మహిళా రిజర్వేషన్లపై బీజేపీ 'మాస్టర్ ప్లాన్'.. పార్లమెంటు బిల్లుకు ముందే దేశవ్యాప్త ప్రచారం!

మొదటి పేజీ తరువాయి

2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టంలో అవసరమైన సవరణలు తీసుకువచ్చేందుకు రంగం సిద్ధమైంది.

పలు రాష్ట్రాల అధ్యక్షులతో నితిన్ నబీన్ కీలక భేటీ..

మహిళ బిల్లుపై దేశవ్యాప్త అవగాహన కల్పించేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో పలు రాష్ట్రాల అధ్యక్షులతో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుతో పాటు ఇరు రాష్ట్రాల ఇన్‌చార్జ్ కార్యదర్శులు హాజరయ్యారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి ఉన్న ఈ ఐదు రోజుల్లో పలు రాష్ట్రాల వ్యాప్తంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలు..

ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు ప్రత్యేక




సమావేశాల్లో మహిళ బిల్లు చర్చకు రానుంది. మూడు రోజుల్లోనే వీటికి ఆమోద ముద్ర వేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్లను 2029 సాధారణ ఎన్నికల నుంచి అమల్లోకి తీసుకురావాలని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనివల్ల చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుకు, నియోజకవర్గాల పునర్విభజనకు బీజేపీ సర్కార్ సిద్ధమవుతోంది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యను 50 శాతం వరకు పెంచాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ విషయంపై ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపారు.

మహిళా రిజర్వేషన్లపై భిన్నాభిప్రాయాలు..

మహిళా రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నప్పటికీ, అమలు చేసే విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్ష పార్టీలు 2011 గణాంకాల కంటే, 2026 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. నియోజకవర్గాల సంఖ్య పెంచడం వల్ల దక్షిణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందనే ఆందోళనల నేపథ్యంలో 2026 లెక్కల ప్రాధాన్యతను విపక్షాలు నొక్కి చెబుతున్నాయి. పార్లమెంటులో మహిళ బిల్లు ఆమోదం పొందిన తర్వాత దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి, మహిళా ఓటర్లను తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. 2029 ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చే ఈ చట్ట సవరణ బిల్లు భారత ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ కీలక బిల్లుపై పార్లమెంటులో ఎలాంటి చర్చ జరుగుతుందోనని దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# అమరావతిలో క్వాంటం నవశకం..
## ఏప్రిల్ 14న దేశంలోనే తొలి టెస్ట్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నారు.

హార్డ్‌వేర్ తయారీకి కేంద్రంగా అమరావతి

కేవలం సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్స్‌కే పరిమితం కాకుండా క్వాంటం కంప్యూటర్ల హార్డ్‌వేర్ తయారీలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ ఆశయ సాధనలో భాగంగానే అమరావతిలో ఈ టెస్టింగ్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద పనిచేసే ఈ కేంద్రాల్లో, క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను పరీక్షించి, సర్టిఫికేషన్ ఇస్తారు. ఇటీవలే 30కి పైగా క్వాంటం హార్డ్‌వేర్ తయారీ సంస్థలతో సీఎం సమావేశమై, అమరావతిని దేశ క్వాంటం హార్డ్‌వేర్ నెట్‌వర్క్‌కు యాంకర్ నోడ్‌గా తీర్చిదిద్దాలని



నిర్దేశించారు. క్రయోజెనిక్స్, ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో స్వదేశీ ఉపకరణాల తయారీకి ఈ కేంద్రం ఊతమివ్వనుంది.

గ్లోబల్ హబ్‌గా క్వాంటం వ్యాలీ

అమరావతిని ప్రపంచంలోని మొదటి 5 క్వాంటం హబ్‌లలో ఒకటిగా నిలపాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దండరాయునిపాలెంలో 50 ఎకరాల్లో 'అమరావతి క్వాంటం వ్యాలీ'ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇందులో భాగంగా అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం భాగస్వామ్యంతో 133 క్యూబిట్ సామర్థ్యమున్న శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. టీసీఎస్, ఎల్ అండ్ టీ, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్నాయి. నూతన ఔషధాల ఆవిష్కరణ, వాతావరణ అంచనాలు, సెమీ కండక్టర్ల డిజైన్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో కీలక పరిశోధనలకు ఈ కేంద్రం వేదిక కానుంది. ఇప్పటికే 80కి పైగా అంతర్జాతీయ సంస్థలు, వర్సిటీలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. క్వాంటం నైపుణ్యాల కల్పనలో భాగంగా ఐదేళ్లలో 45 లక్షల మంది నిపుణులను తయారు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది.

# సీడబ్ల్యూసీలో పార్లమెంటు వ్యూహాలపై అగ్ర నేతల చర్చ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు.

చర్చకు రానున్న ప్రధాన అంశాలు..

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

మహిళా రిజర్వేషన్ బిల్లు: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు.

నియోజకవర్గాల పునర్విభజన: 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు.

పశ్చిమాసియా సంక్షోభం: అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు.



పార్లమెంటు వ్యూహం: కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు.

రాజకీయ ప్రాధాన్యం

రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ జఔజ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది.

ఎన్నికల ప్రయోజనాల కోసమే పార్లమెంట్ సమావేశాలు: మల్లికార్జున ఖర్గే

సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## వైసీపీ నేతలది గుంట నక్కల రాజకీయం - కేంద్ర మంత్రి రామ్మోహన్

మొదటి పేజీ తరువాయి

శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..

త్వరలో నేరడి బ్యారేజ్ పనులు ప్రారంభమవుతాయని.. రైల్వే జోన్ సాధించుకోవటం మరో విజయమంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్దానం ప్రాంతంలోని ఏడు రైల్వేస్టేషన్లను కొత్త రైల్వే జోన్‌లో పెట్టించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. తిరుపతి వెళ్లే భక్తుల కోసం హంసఫర్ ఎక్స్‌ప్రెస్ ఇకపై శ్రీకాకుళం నుంచి బయలుదేరుతుందంటూ ఆయన గుడ్ న్యూస్ చెప్పారు. పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామని.. పొందూరు ఖాదీకి జియో ట్యాగ్ సాధించామనీ వెల్లడించారు. కేంద్రం నుంచి జిల్లాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తున్నానని రామ్మోహన్ పేర్కొన్నారు.

అభివృద్ధిని వైసీపీ జీర్ణించుకోలేదు..!

జిల్లాలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆగ్రహించారు. ప్రజల కోసం పని చేసే నేతలైతే కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేసిన పనులను అభినందించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అమరావతి బిల్లుకు కాంగ్రెస్ కూడా మద్దతు ఇచ్చిందని.. జగన్ పార్టీ మాత్రం బిల్లు సందర్భంగా పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిందని మండిపడ్డారు. అమరావతి చట్టబద్ధత కోసం సీఎం చంద్రబాబు నాయుడు చాలా కృషి చేశారని చెప్పుకొచ్చారు. రాజధానిగా అమరావతికి రాష్ట్ర ప్రజలు ఎన్నికల ద్వారా సంపూర్ణ మద్దతు ఇచ్చారని చెప్పుకొచ్చారు.

వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు..

అధికారంలో ఉన్నప్పుడు రాజధానిపై జగన్ మూడు ముక్కలాట ఆడారని.. ఇప్పుడూ అదే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్న భయం వైసీపీదని ఆరోపించారు. జాతీయస్థాయిలో చంద్రబాబుది ఓ ప్రత్యేక గుర్తింపని కొనియాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనేది వైసీపీ అజెండా అయితే.. చంద్రబాబుది అభివృద్ధి అజెండా అని పేర్కొన్నారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని.. చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమంటూ నిప్పులు చెరిగారు. విశాఖ రాజధాని పేరుతో వైసీపీ నేతలు భూదందా చేశారని ఆరోపించారు రామ్మోహన్ నాయుడు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పూర్తవుతాయని.. కేంద్రం సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఒక పక్క అభివృద్ధి జరుగుతుంటే మరో పక్క వైసీపీ నేతలు గుంట నక్క రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహించారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబు వివక్ష: అనంతపురం జిల్లా వైసీపీ నేతల ధ్వజం




అనంతపురం: చంద్రబాబుకి రైతుల కష్టాలు పట్టవని.. రాయలసీమ అంటే మొదటి నుంచి ఆయనకు చులకనేనని వైఎస్సార్‌సీపీ నేతలు అంటున్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధన కోసం వైఎస్సార్‌సీపీ పోరును ఉధృతం చేసింది. ఈ క్రమంలో శుక్రవారం అనంతపురంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా నిలిపివేయడం వెనుక పెద్ద కుట్ర ఉంది. తాను చెబితేనే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆపేశారని తెలంగాణ సీఎం రేవంత్ అంటున్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించలేదు. రాయలసీమ అంటే చంద్రబాబు కు ఎందుకు చులకన?. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సీమ ప్రాజెక్టులకు ఇన్సూరెన్స్ వంటిది మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ.. తెలంగాణకు మేం వ్యతిరేకం కాదు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు నిలిపివేయడం దుర్మార్గం. ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి అనుమానాస్పదంగా ఉంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తయితేనే తెలంగాణ మాదిరి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 800 అడుగుల్లో నీరు తీసుకోవచ్చు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 854 అడుగుల్లో నీరు తరలించటం అసాధ్యం. నీటి వాటాలు ఖచ్చితంగా తీసుకొచ్చేందుకే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. రాయలసీమ పై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు తో వ్యవహరిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారు?. సీఎం రేవంత్ కోరితే... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపేస్తారా??. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు దొంగ ప్రాజెక్టు అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అంటున్నారు. దొంగ ప్రాజెక్టు అయితే మీరెందుకు వెయ్యి కోట్ల రూపాయల బిల్లులు విడుదల చేశారో పయ్యావుల కేశవ్ చెప్పాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తయితేనే సీమ ప్రాజెక్టు లకు నీరు అందుతుంది. చంద్రబాబు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలి. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ సాగు తాగు నీటి కష్టాలు తీర్చిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదే. అదే స్ఫూర్తి ని కొనసాగించేందుకే వైఎస్ జగన్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టారు. రాయలసీమకు అడుగడుగునా అన్యాయం చేసిన ఘనుడు చంద్రబాబు. హైకోర్టు, ఎయిమ్స్, ఇతర ప్రాజెక్టులను ఇతర ప్రాంతానికి తరలించారు. రాయలసీమ అభివృద్ధి పై చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు చిత్తశుద్ధి ఏది?. సీమ వాసులు టీడీపీ కూటమికే పట్టం కడితే... మీరు చేస్తున్నది ఏమిటి?. సీఎం రేవంత్ రెడ్డి చెప్పేదాకా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆగిపోయాయని చాలా మందికి తెలియదు. టీడీపీ కూటమి కి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది ఈ సమావేశంలో.. మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై. వెంకట్రామిరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు తెలుగు యువశక్తి కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా తమిళనాడులో తెలుగు ప్రజల సమగ్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, తాను తాళి నియోజకవర్గం నుండి పోటీ చేయకుండా.. ప్రజా ప్రయోజనాల కోసం, సమాన హక్కుల కోసం మరింత బలంగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. "తమిళనాడులో సుమారు 70--80 లక్షల తెలుగు ప్రజలు నివసిస్తున్నారు. ముఖ్యంగా ఈ జిల్లాల్లో అధిక ప్రభావం ఉంది. చెన్నై, తిరువల్లూర్, కాంచీపురం, తిరువన్నామలై, వెల్లూర్, కృష్ణగిరి, సేలం, ఈరోడ్, కోయంబత్తూర్, మధురై, తిరుచ్చి, తంజావూరు, చెంగల్పట్టు ఈ ప్రాంతాలు అనేక నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తిగా ఉన్నాయి...సీఎం స్టాలిన్ నాయకత్వంలో తెలుగు సంతతికి చెందిన నాయకులకు గౌరవప్రదమైన స్థానం లభించింది. సుమారు నలుగురు తెలుగు మంత్రులు మంత్రివర్గంలో ఉన్నారు. దాదాపు 20--25 మంది ఎమ్మెల్యేలు తెలుగు ప్రజలను ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇది తెలుగు ప్రజలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించే సమగ్ర పాలనకు నిదర్శనం"అని కేతిరెడ్డి పేర్కొన్నారు. సినీ నటి కస్తూరి... తెలుగు ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో, తమిళనాడు ప్రభుత్వం తక్షణమే స్పందించి.. తెలుగు ప్రజల గౌరవాన్ని కాపాడే



విధంగా చర్యలు తీసుకుంది. ఈ సంఘటన ద్వారా తెలుగు ప్రజల గౌరవం, స్వాభిమానం కాపాడటంలో ప్రస్తుత ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో స్పష్టమవుతుంది. తమిళనాడు తెలుగు యువశక్తి.. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తుంది. తెలుగు ఓటర్లను ఏకతాటిపైకి తీసుకువస్తుంది. డీఎంకే, ఆ పార్టీ కూటమి అభ్యర్థుల విజయానికి కట్టుబడి పనిచేస్తుంది. తమిళనాడులో తెలుగు ప్రజల భద్రత, గౌరవం, ప్రాతినిధ్యం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం డీఎంకే మాత్రమే. ఈ ఎన్నికల్లో డీఎంకే విజయం ఖాయం" అని కేతిరెడ్డి పేర్కొన్నారు.

## 155 రోజుల్లో 100 రోబోటిక్ గుండె శస్త్రచికిత్సలు

### జూబ్లీహిల్స్ అపోలోకు ప్రపంచ రికార్డు




సత్తుపల్లి , నేటి శుభోదయ :హైదరాబాద్, ఏప్రిల్ 8: ఆధునిక గుండె వైద్య రంగంలో జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రి అరుదైన ఘనత సాధించింది. కేవలం 155 రోజుల్లోనే 100 రోబోటిక్ కార్డియాక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసి ప్రపంచ రికార్డు సృష్టించింది. 'డా విన్చి సర్జికల్ సిస్టమ్' సాయంతో నిర్వహించిన ఈ శస్త్రచికిత్సలు మినిమల్లీ ఇన్వేసివ్ సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నదానికి నిదర్శనంగా నిలిచాయి.సీనియర్ కన్సల్టెంట్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ నాగేశ్ అయ్యలసోమయాజుల నేతృత్వంలో నిపుణుల బృందం ఈ ఘనత సాధించింది. క్లిష్ట గుండె శస్త్రచికిత్సల్లో రోబోటిక్ విధానాల వినియోగం పెరుగుతున్నదానికి ఇది సంకేతమని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్ మాట్లాడుతూ, సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీలతో పోలిస్తే రోబోటిక్ శస్త్రచికిత్సలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ఎముకలు కోయాల్సిన అవసరం లేకపోవడం, చిన్న కోతలు మాత్రమే ఉండడం, రక్తనష్టం తక్కువగా ఉండడం వల్ల రోగులు త్వరగా కోలుకుంటారని వివరించారు. నొప్పి తగ్గడం, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గడం, సాధారణ జీవితానికి త్వరగా తిరిగి చేరుకోవడం వంటి లాభాలు ఉన్నాయని తెలిపారు. రోబోటిక్ సాంకేతికత ద్వారా శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వం, స్పష్టత మరింత పెరుగుతుందని చెప్పారు.అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగితా రెడ్డి మాట్లాడుతూ, రోబోటిక్ కార్డియాక్ సర్జరీల వల్ల చికిత్సలో స్థిరత్వం పెరగడంతో పాటు రోగుల భద్రత, సౌకర్యం మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక వైద్య సాంకేతికతను స్వీకరించడంలో అపోలో ఆసుపత్రులు ఎప్పుడూ ముందుంటాయని, ఈ ఘనత దానికి నిదర్శనమని తెలిపారు.అపోలో హాస్పిటల్స్ తెలుగు రాష్ట్రాల సీఈఓ తేజస్వి రావు వీరపల్లి మాట్లాడుతూ, ఈ విజయంతో నవీన వైద్య సేవల అందింపులో సంస్థ కట్టుబాటు మరింత బలపడిందన్నారు. రోబోటిక్ గుండె శస్త్రచికిత్సలు భవిష్యత్ వైద్య రంగానికి దిశానిర్దేశం చేస్తాయని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రపంచ స్థాయి గుండె వైద్య సేవలను అందించేందుకు సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, రోబోటిక్ శస్త్రచికిత్సల విస్తృత వినియోగం గుండె చికిత్స విధానాలను పూర్తిగా మార్చివేస్తుందని, శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వం పెరగడం, సమస్యలు తగ్గడం, రోగులు త్వరగా కోలుకోవడం వంటి ప్రయోజనాలతో భవిష్యత్తులో కొత్త ప్రమాణాలు నెలకొల్పనుందని పేర్కొన్నారు.

## మల్కాజ్‌గిరిలో అభివృద్ధికి శ్రీకారం బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



సత్తుపల్లి , నేటి శుభోదయ :నేరెడ్ మెట్,ఏప్రిల్ 10:మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వేగం పెంచుతూ, ప్రజల సమస్యలపై స్పందన చూపుతున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మౌలాలి డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.మౌలాలి డివిజన్‌లోని ప్రగతి నగర్‌లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా లక్ష్మీ నగర్‌లో రూ.9 లక్షలతో చేపట్టనున్న రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులు, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మౌలాలి డివిజన్ భరత్ నగర్‌కు చెందిన కారింగుల రాణి గౌడ్ కుటుంబాన్ని, ఈస్ట్ మారుతి నగర్‌కు చెందిన భాగ్యానంద్ రావు కుటుంబాన్ని, వినాయక్ నగర్ డివిజన్ కాకతీయ నగర్‌కు చెందిన ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, మారేడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేష్, జోగు శీను, దినేష్, నవాబు, సాయికిరణ్, హబీబ్, గణేష్, మురళి నాయుడు హరీష్ రెడ్డి, నర్సింగరావు, ఫరీద్, సురేష్, బాలకృష్ణ, పేపర్ శీను, బంగారు మల్లేష్, అరుణ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## పీసరి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



సత్తుపల్లి , నేటి శుభోదయ :శామీర్ పేట, ఏప్రిల్ 10:దేవరయాంజాల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పీసరి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మల్కాజ్‌గిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లోని వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతారామ చార్యులు, ఫణికుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా పీసరి శ్రీనివాస్‌రెడ్డిని పలువురు నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గతంలో దేవరయాంజాల్ మాజీ సర్పంచ్‌గా, అల్వాల్ సొసైటీ మాజీ చైర్మన్‌గా, ఉమ్మడి శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడిగా సేవలందించి పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, రామాలయం మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి, నానిగళ్ళ హరిగోపాల్, గుడిసేని హరికృష్ణ, మాజీ వార్డు సభ్యులు మనిగొండ శ్యామకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుతారిగుడెం దుర్గయ్య, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కట్ట శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రతిభ చాటిన జగత్‌గిరిగుట్ట మహిళా కళాశాల విద్యార్థినులు



సత్తుపల్లి , నేటి శుభోదయ :శామీర్ పేట, ఏప్రిల్ 10:ఆన్‌లైన్ విద్యా వేదికలో నిర్వహించిన కోర్సులను విజయవంతంగా పూర్తిచేసి ధృవపత్రాలు పొందిన విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ పేర్కొన్నారు. జగత్‌గిరిగుట్ట శామీర్‌పేట్ మహిళా కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు బ్యాంకింగ్, బీమా అంశాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత లెక్కల నిర్వహణపై ఎనిమిది వారాల కోర్సులను మెరుగైన శాతంతో పూర్తిచేసి ప్రతిభ చాటారు.ఈ కోర్సుల ద్వారా బ్యాంకింగ్ ప్రాథమికాలు, రిజర్వ్ బ్యాంకు నిబంధనలు, డిజిటల్ బ్యాంకింగ్ విధానాలు, బీమా పాలసీలు, ప్రమాద నిర్వహణ, క్లెయిమ్ పరిష్కారం వంటి అంశాలతో పాటు లెక్కల నిర్వహణలో కృత్రిమ మేధస్సు వినియోగం, ఆర్థిక విశ్లేషణ పద్ధతులు, పన్నుల సిద్ధం, సాంకేతిక వ్యవస్థల సమన్వయం వంటి విషయాల్లో అవగాహన పెంపొందించుకున్నారు.విద్యార్థినుల సాధన వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, రజని తదితరులు పాల్గొన్నారు.10ఎస్ ఎమ్ పి టి 1ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రతిభ చాటిన జగత్‌గిరిగుట్ట మహిళా కళాశాల విద్యార్థినులతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇస్రాత్

## గార్లపాటి రామకృష్ణ కు తెలుగు బుక్ ఆఫ్ ఐకాన్ అవార్డు

సత్తుపల్లి , నేటి శుభోదయ ::: విశ్రాంత గ్రంథ పాలకులు గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ




ప్రతిష్టాత్మకమైన తెలుగు బుక్ ఆఫ్ ఐకాన్ అవార్డు-2026కు ఎంపిక అయ్యారు. శనివారం హైదరాబాదు త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోనున్నారు. గార్లపాటి పాపాచలం,కమల దంపతుల తొలి సంతానమైన రామకృష్ణ హైస్కూల్, ఇంటర్ విద్య కల్లూరులో,డిగ్రీ ప్రధమ సంవత్సరం సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల,ద్వితీయ, తృతీయ సంవత్సరాలు ఖమ్మం ఎస్సార్ అండ్ బిజియన్నార్ కళాశాలలో పూర్తి చేసారు. బిఎల్ ఐయస్సీ,ఎమ్మే లు అనంతపురం కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలొ చదివారు. గ్రంధపాలకునిగా ప్రధమ నియామకం 1988లో చంద్రుగొండలో చేరి 1997 వరకు అక్కడే పనిచేశారు.అదే సంవత్సరం సత్తుపల్లి గ్రంధాలయానికి బదిలీ అయి 2020 వరకు షుమారు23 సంవత్సరాలు పని చేసి ఉద్యోగ విరమణ చేశారు.

### - గ్రంధ పాలకునిగా నిరుపమాన సేవ

సత్తుపల్లి గ్రంథాలయం గ్రంథ పాలకునిగా పని చేసిన 23సంవత్సరాలు వివిధ సాహిత్య కార్యక్రమాలలో అవిరళ కృషి జరిపారు. ప్రతిఏటా జరిగే గ్రంథాలయ వారోత్సవాలను విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే విధంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు, ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలను నిత్యం అందుబాటులో ఉంచేవారు.ఈ గ్రంథాలయంలో పుస్తక జ్ఞానం సంపాదించి ఉద్యోగాలు సాధించిన నిరుద్యోగులు ఎందరో ఉన్నారు.

### - సాహిత్య సేవలో నిరంతర కృషి




ఒకవైపు గ్రంధపాలకునిగా పని చేస్తూ మరోవైపు సృజన సాహితీ సమాఖ్య స్థాపనలో మిత్ర బృందంతో కలసి కీలకంగా వ్యవహరించారు. ఇరవై ఏళ్ల వ్యవధిలో పాతిక పైగా పుస్తకాలు ప్రచురణ కావడంలో ప్రధాన భూమిక వహించారు. అనేక మంది సాహితీవేత్తలతో పుస్తక ఆవిష్కరణలు, సాహిత్య సమ్మేళనాలు,చర్చా వేదికలు సృజన వేదికగా నిర్వహించారు.

### గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ ఏర్పాటు

ఒకవైపు సృజన సాహితీ సమాఖ్య కార్యక్రమాలు నిర్వహిస్తూనె తన సహచారుడైన బొల్లేపల్లి మధుసూదన రాజుతో కలిసి తమ తండ్రులైన గార్లపాటి పాపాచలం, బొల్లేపల్లి సత్యనారాయణ రాజు ల స్మారకార్థం 'గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్' ఏర్పాటు చేసుకుని విద్యార్థుల మాతృభాషాభి వృద్ధి కొరకు ప్రతి సంవత్సరం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థుల మాతృభాష కు వేమన శతకం ఎంతగానో ఉపయోగపడుతుందని భావించి శతక పద్య పుస్తకాలను ప్రచురించి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తూ "పద్యగళార్చనలు,విద్యార్థులకు శతక పద్య అవధానాలు ఏర్పాటు చేస్తున్నారు.

### - నిరంతర సాహిత్య కృషి-అవార్డుకు సోపానం

వివిధ వేదికల ద్వారా రామకృష్ణ చేస్తున్న సాహిత్య కృషి కారణంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సంస్థ అధినేత డాక్టర్ చింతపట్ల వెంకటాచారి 2026 తెలుగు బుక్ ఆఫ్ ఐకాన్ అవార్డు కు ఎంపిక చేసారు.ఈ సందర్భంగా రామకృష్ణ స్పందన తెలియచేస్తూ తనను ఐకాన్ అవార్డుకు ఎంపిక చేసిన వెంకటాచారికి కృతజ్ఞతలు తెలిపారు. మిత్రుల సహకారంతో తాను ఇవన్నీ చేయగలిగామని అన్నారు.గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ కార్యక్రమాల ద్వారా లభించిన ఈ అవార్డును మా ఇద్దరి (రామకృష్ణ, మధుసూదన రాజు) తండ్రులైన పాపాచలం, సత్యనారాయణ రాజు లకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

### - సన్నిహితుల అభినందనలు

గార్లపాటి రామకృష్ణ తెలుగు బుక్ ఆఫ్ ఐకాన్ అవార్డు కు ఎంపిక కావడం పట్ల వివిధ సంస్థలు అభినందనలు తెలిపాయి. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దాయానంద్,అశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సృజన సాహితీ సంస్థ నిర్వాహకులు గట్టె వాసు,ఆడమ్స్,పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య,గంద్ర కిషోర్ కుమార్ రెడ్డి, గాదిరెడ్డి రాంబాబు రెడ్డి,గురుజ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చిత్తలూరి ప్రసాద్,గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ సహచర మిత్రులు మధుసూదన రాజు,పలువురు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఖమ్మంలో యదేచ్ఛగా చెరువుల కబ్జా, రాజకీయ అండతో సాగుతున్న దందా

**సీనియర్ మంత్రుల జిల్లా, కానీ ఆక్రమణలపై చర్యలు ఏవి**

**ఖమ్మంకు హైడ్రా రావాలి, ఆక్రమణలకు చెక్కు పెట్టాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం ఉమ్మడి జిల్లాకు ఓ పేరుంది. ఆ పేరును కొందరు చెడు కొట్టుతున్నారు అనే అపవాదు హాట్ టాపిక్ గా మారుతోంది. అది ఖమ్మం నియోజకవర్గ పరిధిలో సుమారు దశాబ్ద కాలంగా అక్రమణల పరంపర కొనసాగుతోంది. ఖమ్మం నగరంలో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు రోజు రోజుకీ పెరుగుతోంది. వేల ఎకరాల చెరువు శిఖం భూములు రాజకీయ అండతో కబ్జా అవుతుండగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తూ ఊరుకోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. సీనియర్ మంత్రులు ఉన్న జిల్లా, కానీ కబ్జాలకు బ్రేక్ లేకుండా పోతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇద్దరూ ఖమ్మం జిల్లాకు చెందిన వారే అయినప్పటికీ ప్రభుత్వ భూముల పరిరక్షణలో విఫలమవుతున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

### - రాజకీయ అండ లేకుండా సాధ్యమేనా

చెరువు శిఖం భూములపై భారీ ఆక్రమణలు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కబ్జాలు ఫెన్సింగ్ వేసుకుని బహిరంగంగా ఆక్రమణలు పాల్పడుతున్నప్పటికీ పాలకులు చూస్తూ ఉండకపోతే ఇది సాధ్యమేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన చెరువులే మాయం చేస్తున్న రాజకీయ గేమ్ లకారం చెరువు, దంసాలాపురం పెద్ద చెరువు,ఖానాపురం చెరువులు ఒకప్పుడు వేల ఎకరాలకు సాగునీరు అందించాయి. ఇప్పుడు ఆక్రమణలతో కనుమరుగవుతూ ఆనవాళ్లు హద్దులు కనిపించకుండా పోతున్నాయి.

### - సర్వే నెంబర్ల మాయాజాలం

చెరువు భూములకు సర్వే నెంబర్లు మార్చివేసి, ప్రైవేట్ ల్యాండ్లుగా చూపించి క్రయ విక్రయాలు జరుపుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాకు బలవుతున్న బాధితులు పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు.

### - అండర్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌లో రాజకీయ ప్రాభవం

కేంద్ర నిధులతో ప్రాజెక్ట్ భూసేకరణలో పక్షపాతం ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమవారికి నష్టం రాకుండా ప్లానింగ్ మార్చి పేద రైతుల భూములే లక్ష్యంగా కాలువలు తీస్తున్నారని తీవ్ర విమర్శలు తలెత్తాయి.

### ఎస్‌టిపి పైపులైన్ మార్పు ఎవరి ప్రయోజనం కోసం

గంగమ్మ గుడి నుంచి పైపులైన్ దారి మార్చి స్థానిక రాజకీయ నేత అండతో అధికారుల బంధుప్రీతితో వారి భూములను కాపాడే ప్రయత్నం చేస్తూ చిన్న రైతులపై మాత్రం కఠిన చర్యలకు పాల్పడుతున్నారు. రైతుల ఆగ్రహం ఉప్పొంగుతోంది. ఆక్రమణ దారులను విడిచిపెట్టి దశాబ్దాలుగా సాగు చేస్తున్న దీవిస్తున్న తమ భూముల స్వాధీనం చేసుకోవడం పట్ల జీవనాధారం కోల్పోతున్న చిన్న రైతులు పోరాటానికి సిద్ధం అంటూ హెచ్చరికలు చేస్తున్నారు.

### - అధికారులు ఎందుకు మౌనం

ఇంత జరుగుతున్న భారీ అవకతవకలు వెలుగులోకి వస్తున్నా స్పందన లేకపోవడంతో జిల్లా యంత్రాంగం పాత్రపై అనుమానాలు కలుగుతున్నాయి ఇందుకు రాజకీయ ఒత్తిళ్లే కారణమా అన్న చర్చ జరుగుతుంది. ఖమ్మంకు హైడ్రా తప్పదా ఆక్రమణలపై కఠిన చర్యల కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం ఉంది. హైదరాబాదు తరహాలో ఖమ్మంలో హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలకు గురవుతున్న భూములను కాపాడాలని ప్రజల నుండి డిమాండ్ వినిపిస్తోంది. లేకపోతే చెరువుల అంతరించిపోవడం ఖాయం.

### -- పేద రైతుల భూములపై కఠినత్వం బడాబాబుల కబ్జాలపై మౌనం ఎందుకు

మంత్రుల జిల్లా అయిన ఖమ్మంలోనే ఇలా ఉంటే, మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది పరిపాలనా వైఫల్యమా, లేక రాజకీయ రక్షణలో జరుగుతున్న కబ్జా రాజ్యమా అని అనుమానాలు కలుగుక మానవు.



## అమెరికా సామ్రాజ్యవాదానికి ఘోరమైన ఓటమి

**- బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో**

**- ట్రంప్ దురహంకారానికి సరైన గుణపాఠం జరిగింది**

**అంతర్జాతీయ రాజకీయాలలో ప్రాముఖ్యతను కోల్పోయిన భారత్**

**సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చాలాయించడానికి, ప్రపంచ వనరులను దోపిడీ చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేశాయని, సామ్రాజ్యవాదరంకారంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తామని, రాతి యుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారానికి తగిన గుణపాఠం చైనా సాంకేతిక సహకారంతో ఇరాన్ చెప్పిందని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి ప్లీనం మాచర్ల భారతి అధ్యక్షతన జరిగింది. ఈ ప్లినంకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇరాన్ పాలకవర్గం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉన్నా, తమకు అనుకూలంగా ఇరాన్ పాలన చేయకపోయినా, అక్కడి మత ప్రేరిత పాలనా పద్ధతులు నచ్చకపోయినా, ఇరాన్ ప్రభుత్వాన్ని ఉంచాలా, దించాలా అన్నది అక్కడి పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలని, ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదని అన్నారు. ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే నాశనం చేస్తామంటూ ఆనాటి హిట్లర్ లాగా ట్రంపు హెచ్చరికతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని తెలిపారు. చైనా సాంకేతిక సహకారంతో బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో ప్రపంచ పోలీస్, అత్యంత ఆర్థిక శక్తి కలిగిన అమెరికాను ఎదిరించి ఇరాన్ నిలిచిందని అన్నారు. వియత్నాం యుద్ధం అనుభవాలను ట్రంపు తెలుసుకోవాలని, కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను అమెరికా రంగంలోకి దించిందని గుర్తు చేశారు. 20 ఏళ్లపాటు వియత్నాంలో అమెరికా యుద్ధం చేసిందని, చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదని అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. రాజకీయ సంకల్ప బలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందని నాడు వియత్నాం చరిత్ర, నేను ఇరాన్ యుద్ధం నిరూపించిందని అన్నారు. ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించిందని. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయం అన్నారు. చైనా, రష్యా అండతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదంపై ఇరాన్ విజయం సాధిస్తే, అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ తాన ప్రాముఖ్యతను కొల్పోయిందని విమర్శించారు. అమెరికా చెప్పింది చేసే దుర్మార్గపు అలవాటు ఉన్న మోడీ పాలనలో భారత దేశం తన స్థాయి దిగజారిందని, పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నడిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు,బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, మడుపల్లి గోపాల్ రావు జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వేసవి కాలం(రాగి అంబలి)పంపిణీ చేసిన అంజయ్య గౌడ్

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**

**-భారత్ పెట్రోలియం (పార్వతి చంద్ర ఫిల్లింగ్ స్టేషన్),ఆయిల్ అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణి**



నేటిశుభోదయ:తలకొండపల్లి (ఏప్రిల్:8)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన(భారత్ పెట్రోలియం)పార్వతి చంద్ర ఫిల్లింగ్ స్టేషన్ ఆయిల్ అంజయ్య గౌడ్ కుమారుడు అయిల్ సాయి కుమార్ గౌడ్ (నాని ) వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సాయి కుమార్ గౌడ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజీగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,శ్రీరామ్ యాదవ్, అబిలాష్ గౌడ్, ఐలయ్య యాదవ్,,రాము,రాఘవేందర్,పృధ్వి,గ్రామస్తులు యువకులు )తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సాంకేతికతతో అంగన్‌వాడీ సేవల మెరుగుదల

**అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**11,650కు పారదర్శక టెండర్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు.**
**త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.**
**సిబ్బంది సంక్షేమం, వేతనాల పెంపుపై సానుకూల నిర్ణయం త్వరలో**
**అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ).**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10,( నేటి శుభోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయమైన కొమ్ము నృత్యంతో స్వాగతం పలికిన అనంతరం మంత్రి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించి, అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన ఆహార పదార్థాలు, పిల్లలకు అర్థమయ్యే విధంగా రూపొందించిన విద్యా నమూనాలను పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. "బేటీ బచావో" పథకం కింద ఆడపిల్లల తల్లులకు హిమాలయ కిట్లను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోషకాహార కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పిల్లల బరువు, పోషకాహార వివరాలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పారదర్శకత, వేగం పెరుగుతాయని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడిందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఓపెన్ టెండర్ విధానంలో కొనుగోలు చేపట్టగా ప్రారంభంలో సుమారు రూ " 14,000 వరకు ధరలు వచ్చినప్పటికీ పలు దఫాల టెండర్ ప్రక్రియ అనంతరం ఒక్కో ఫోన్‌ను రూ 11,650కు పొందగలిగామని తెలిపారు. ప్రజల డబ్బు ఆదా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం రూ 9,000కు ఫోన్లు కొనుగోలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం చేపట్టిన పారదర్శక విధానంపై దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, భద్రాద్రి కొత్తగూడెం వంటి జిల్లాల్లో అంగన్‌వాడీలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి 12 వేల భవనాలు మంజూరు చేయడం, మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఇప్పటివరకు సుమారు రూ 8 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీవో విడుదలకు ముందే రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వేతనాల పెంపు అంశాన్ని పరిశీలిస్తున్నామని, త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. అదేవిధంగా సుమారు 15 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం కేవలం రూ 2,800 మాత్రమే అందిస్తోందని, మిగతా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. జీతభత్యాల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని చెప్పారు.



హైదరాబాద్‌లో 275 మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో నిపుణులు, అంగన్‌వాడీ టీచర్లతో కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి చర్యలపై మేధోమథనం నిర్వహిస్తామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లా, బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్‌ఫోన్‌లు అందించడం ద్వారా సేవల సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ఆధునీకీకరించడంలో ఈ కార్యక్రమం కీలకమని, కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కీలకమని పేర్కొన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చామని, చెంద్రుగొండ మండలం మద్దుకూరు కేరళ తరహాలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అన్ని కేంద్రాలకు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుల విస్తరణతో సేవలు మరింత విస్తరించాయని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి జీతభత్యాలు పెంపు, సంక్షేమ చర్యలు మరింత విస్తరించాలని మంత్రి ని కోరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 1954 అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ చేయడం ద్వారా ఐసీడీఎస్ సేవలు మరింత సమర్థవంతంగా అమలు అవుతాయని తెలిపారు. డేటా సేకరణ, నివేదికల పంపిణీ, లబ్ధిదారుల వివరాల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం 2061 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. 197 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. పిల్లల వివరాల నమోదు, పోషకాహారం పంపిణీ వంటి కార్యక్రమాల్లో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు .అనంతరం మంత్రి చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరీక్ష సమయం కన్నా ముందే విద్యార్థులను పంపించిన ప్రిన్సిపాల్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ విధుల్లో నిర్లక్ష్యం వహించి ఇష్టారాజ్యంగా పిల్లలను పరీక్ష సమయం ముగియక ముందే విద్యార్థులు అందరినీ ఇంటికి పంపించడంతో ఉపాధ్యాయులందరూ కూడా 12 గంటలకే ఇంటికి వెళ్ళిపోయారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులందరికీ ఏప్రిల్ 8వ తేది నుండి సమ్మేటివ్-2 వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. 6వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 11.30 వరకు, 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 11.45 గంటల వరకు మరియు 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ డైరెక్టర్&కమిషనర్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. 12 గంటల నుండి 12.30 గంటల వరకు మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత విద్యార్థులను ఇంటికి పంపించి ఉపాధ్యాయులు వెళ్లిపోవాల్సి ఉంటుంది ఏప్రిల్ 10 వ తేది ఇంగ్లీష్ పరీక్ష రోజు మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇ.గోపి పరీక్ష సమయం పూర్తి గాక ముందే 11 గంటల నుండి 11.30 నిమిషాల వరకే అన్ని తరగతుల విద్యార్థుల నుండి జవాబు పత్రాలు తీసుకొని 11.45 గంటల ప్రాంతంలో అసెంబ్లీ నిర్వహించి మధ్యాహ్న భోజనం తినే విద్యార్థులు తినగానే 12 గంటల ప్రాంతంలో అందరూ విద్యార్థులను పంపించగానే టీచర్లు అందరూ కూడా వారి వారి కార్లలో వెళ్ళిపోయారు. పరీక్ష సమయం గడవక ముందే పేపర్లు తీసుకొని పంపిస్తున్నారని విద్యార్థులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఏ సమయానికి వెళ్ళారు,టీచర్లు ఏ సమయానికి వెళ్లారనేది పాఠశాలల్లో సీసీ కెమేరాలు చూస్తే తెలుస్తుంది అదేవిధంగా ఎఫ్ ఆర్ ఎస్ ముఖ గుర్తింపు హాజరు చూసిన కూడా టీచర్లు ఏ టైంకు వెళ్ళారో తెలుస్తుంది. కావున అధికారులు విచారణ చేసి సదరు ప్రిన్సిపాల్ గారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు మరియు తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఇంటర్ పరీక్షలు మరియు పదవ తరగతి పరీక్షలలో నిర్లక్ష్యం వహించినందుకు విధుల్లో నుంచి తప్పించిన కూడా ప్రిన్సిపాల్ వ్యవహార శైలిలో మార్పు రాకపోవడం ఆశ్చర్యకరం.

## మహేశ్వరం నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత మేడం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి జంగయ్య ముదిరాజ్. మహేశ్వరం గ్రామ 14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పినా మౌని శ్రీకాంత్. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఇటామోని లావణ్య భర్త అంజయ్య గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి!

**హ్యూమన్ రైట్స్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్**
**-అధికంగా ఫీజు వసూలు చేస్తున్న స్కూళ్లపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్**



నేటిశుభోదయ: తలకొండపల్లి(ఏప్రిల్10) రంగారెడ్డి జిల్లాలో కల్వకుర్తి నియోజకవర్గం లో పలు ప్రైవేట్ విద్యాసంస్థలు నడుపుతున్న యజమానులు ఫీజు విషయంలో పిల్లల తల్లిదండ్రులను వేధిస్తున్నారని,ఫీజు అనేది ఒక నియంత్రణ పద్ధతితో ఉండాలి కానీ అధిక ఫీజులతో పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యం పై ప్రభుత్వం,జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పేద బీదల పక్షాన ఎంతవరకైనా పోరాటం చేస్తామని హాయ్ శ్రీశైలం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

**- ప్రారంభించిన రాందాస్ నాయక్, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ 19 వ వార్డు లాలాపురం నందు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేయడమే ప్రభుత్వం లక్ష్యమని ఇప్పటికే ద నియోజకవర్గంలో మొదటి విడతలో 5000 ఇళ్ళు మంజూరు చేసినమని ఇప్పటికే నిర్మాణ దశ పూర్తి అవుతున్నాయి. రెండో విడతలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చింతనిప్పు సులోచన చలపతి రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, వార్డు అధ్యక్షులు పాసంగులపాటి రవి, సంక్రాంతి నర్సయ్య, చింతనిప్పు ప్రసాద్, మోదుగు వెంకటి, షేక్ సత్తార్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**- డాక్టర్ కాపా మురళి కృష్ణ**




వైరా, నేటి శుభోదయ ::: వైరా పట్టణంలోని టీజీఆర్ఎస్ అండ్ జేసీ కళాశాలలో నిర్వహించిన ఏటీఎల్ ఎక్స్‌పో కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను పరిశీలించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ , వారి ప్రతిభను ప్రశంసించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏటీఎల్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమాజ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేదిశగాముందుకుసాగాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాన్నిఅభినందించారు. ఈ కార్యక్రమలో ఏ ఎం ఓ పెసరప్రభాకరరెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వరావు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భగవద్గీత పారాయణంలో గోల్డ్ మెడల్ సాధించిన మిట్టపల్లి మంజుల రాయపూడి మాధవి




వైరా, నేటి శుభోదయ ::: వైరా కోదండ రామాలయం మాజీ చైర్మెన్ మిట్టపల్లి క్లాత్ షోరూం అధినేత మిట్టపల్లి శ్రీ నివాసరావు, సతీమణి మిట్టపల్లి మంజుల ఏప్రిల్ 2026 మైసూర్ లో జరిగిన దత్తపీఠం వారి భగవద్గీత పారాయణం700 శ్లోకాల్లో గోల్డ్ మెడల్ సాధించింది. ఆదేవిదంగా వైరా కు చెందిన రాయపూడి మాధవి గోల్డ్ మెడల్ సాధించింది. ఇద్దరు గోల్డ్ మెడల్ సాధించటం పట్ల12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత రాయపూడి రజని రంగా వాసవి మిట్టపల్లి సుధ రాయల అన్నపూర్ణ నూకల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి రాయల రోజా సుగ్గల మాధవి కోదు మూరి భాగ్యలక్ష్మి గజ్జలమణీ రాయపూడి ఉష తదితరులు అభినందనలు తెలిపారు.



## మల్లారెడ్డిపల్లి లో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**50 000 రూపాయలు విరాళం అందజేసిన సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి**



గజ్వేల్ నియోజకవర్గం 10 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు శుక్రవారం హోమం, జలాధివాసం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి, మాట్లాడుతూ అందరికీ హనుమాన్ స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ, హనుమాన్ ఆలయ నిర్మాణానికి స్వామివారి పునః ప్రతిష్ట మహోత్సవానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రజలు సహకరించాలని కోరుతూ రాబోయే రోజుల్లో గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలను, అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు, ముఖ్యంగా యువత దైవభక్తి సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు, ఆదివారం స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు, అనంతరం పురోహితులు రాయవరం రవీంద్ర శర్మ, గురుస్వామి అంజా గౌడ్, మాట్లాడుతూ హనుమాన్ దేవాలయం నిర్మాణం, స్వామివారి పునః ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని, గ్రామ సర్పంచ్( 50, 000,) యాభై వేల రూపాయలు విరాళం అందజేశారు అని, అలాగే గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి, ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని తెలిపారు, అలాగే చాలామంది ఆలయ నిర్మాణానికి, స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తాం

**దేశపాగ నరసింహ**


**నందుపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాట్లు సర్పంచ్ దేశపాగ నరసింహ**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో హెచ్ఎండిఏ నిధులనుండి రెండు ఐమాక్స్ లైట్లు కేఎల్ఆర్ చొరవతో నందు పల్లి గ్రామానికి ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ ఐమాక్స్ పోల్స్ కి లైట్స్ ఫిటింగ్ చేయడం జరిగింది అన్నారు గ్రామానికి మంజూరు చేసిన హెచ్ఎండిఏ యజమానానికి మరియు ప్రత్యేకంగా కేఎల్ఆర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు గ్రామా అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కెఎల్ఆర్ ని కోరమని తెలియజేశారు యొక్క కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ షేక్ షరీఫ్, హబీబ్ మరియు కొమ్ము ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా పత్రిక విలేకరులకు తెలియజేశారు.

## మొరార్జీ దేశాయ్ ఆశయాలు సాధించాలి షేక్ హాజీ బాబా

**మహేశ్వరం మండలం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల్ అధ్యక్షులు షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా మాట్లాడుతూ దివంగత భారత 04 వ మాజీ ప్రధానమంత్రి కీర్తిశేషులు మొరార్జీ దేశాయి 32 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు భారత స్వాతంత్ర్య సమర యోధుడు, జనతా పార్టీ నాయకుడు. అతను 1977 మార్చి 24 నుండి 1979 జూలై 26 వరకు భారతదేశ 4వ ప్రధానిగా తన సేవలనందించాడు. అతను భారత దేశము, పాకిస్తాన్ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలైన భారతరత్న, నిషానే పాకిస్తాన్ లను పొందిన ఏకైక భారతీయుడు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రభుత్వంలో అనేక కీలక పదవులను చేపట్టాడు. వాటిలో: బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత హోంమంత్రి, ఆర్థికమంత్రి పదవులతో పాటు భారతదేశ 2వ ఉపప్రధాని పదవిని చేపట్టాడు. అంతర్జాతీయంగా దేశాయ్ తన శాంతి ఉద్యమం ద్వారా కీర్తి సంపాదించాడు. అతను దక్షిణ ఆసియాలో ప్రత్యర్థి దేశాలైన పాకిస్తాన్, భారతదేశం మధ్య శాంతిని ప్రారంభించడానికి అనేక ప్రయత్నాలు చేసాడు. 1974 మే 18న రాజస్థాన్‌లోని పోఖ్రాన్ లో జరిగిన మొదటి అణుపరీక్ష తరువాత అతను చైనా,తో స్నేహపూర్వక సంబంధాలను పునరుద్ధరించడానికి సహాయం చేసాడు. మొరార్జీ దేశాయ్ కృషి భారతదేశ ప్రజలు ఎప్పటికీ మరువలేనని ఆయన ఆశయాల సాధన కోసమే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా పిలుపునిచ్చారు.

## మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసంను పెంపొందిస్తాయి

**రాగం హరిశంకర్ యాదవ్..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పరిధిలోని నాగార్జున గ్రామర్ హై స్కూల్‌లో న్యూ మోంక్స్ కుంగ్-ఫూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కుంగ్-ఫూ బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 226-నల్లగండ్ల డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సుమారు 40 మంది విద్యార్థులకు తదుపరి స్థాయి బెల్టులు, ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కుంగ్-ఫూ వంటి శిక్షణలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతర సాధనతో ఉన్నత స్థాయిలకు ఎదిగి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కుంగ్-ఫూ నైపుణ్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చిన్న వయస్సులోనే ఈ తరహా శిక్షణ పొందడం వారి సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కొరస్పాండెంట్ కె. శ్రీనివాస్ శంకర్, ప్రధానోపాధ్యాయురాలు కె. శిరీష, తెలంగాణ కుంగ్-ఫూ అసోసియేషన్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎన్. బాలరాజు యాదవ్, రంగారెడ్డి జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ జి. రమేష్, మహబూబ్‌నగర్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కె. సత్యం, బ్రూస్ లీ కుంగ్-ఫూ ప్రతినిధి నందు, హైదరాబాద్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఏ. యోగేశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి కార్యక్రమానికి ఆహ్వానం కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:) మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ స్టేషన్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా లో సంఘసంస్కర్త క్రీస్తు శేషులు మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడానికి. మన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ .వైస్ చైర్మన్ .డైరెక్టర్లు .ఆలయ కమిటీ చైర్మన్లు.వైస్ చైర్మన్లు. డైరెక్టర్లు.మాజీ జెడ్పిటిసిలు .మాజీ ఎంపీటీసీలు.మాజీ సర్పంచులు. నూతన సర్పంచులు. మాజీ ఉప సర్పంచులు. నూతన ఉపసర్పంచులు. మాజీ వార్డ్ నెంబర్లు. నూతన వార్డు మెంబర్లు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. విద్యా కమిటీ చైర్మన్ లు. విద్యా కమిటీ సభ్యులు.కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు. కమిటీ సభ్యులు. అనుబంధ సంఘాలు బీసీ . ఎస్సీ ఎస్టి మైనార్టీ. మహిళ. యువజన. ఎన్ఎస్ యుఐ. సోషల్ మీడియా. సంఘాల అధ్యక్షులు. ప్రతినిధులు. సభ్యులు. గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు. నూతన అధ్యక్షులు. కమిటీ సభ్యులు. అందరూ రేపు శనివారం రోజున ఉదయం 10గంటలకు సకాలంలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనాలని కోరడమైనది కాకి ఈశ్వర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ "ఎడ్యుకేట్ , ఎగిటెట్, ఆర్గనైజ్" అనే మంత్రం కేవలం మాటలు మాత్రమే కాకుండా, అది ఒక శక్తివంతమైన ఉద్యమం మరియు తరతరాలకు స్ఫూర్తినిచ్చే జీవన విధానం అని పేర్కొన్నారు. శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్‌లోని మియాపూర్ బస్ డిపో వద్ద నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, ఒక మహా విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాకిరణం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని, ఆయన కలల భారతదేశాన్ని నిర్మించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అదనంగా, అంబేద్కర్ జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందని, ఎలాంటి కష్టాలు, అణచివేతలు ఎదురైనా సంకల్పం మరియు విద్యతో సమాజంలో మార్పు సాధ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సామ్రాట్, కోటేశ్వరరావు, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, కట్ల శేఖర్ రెడ్డి, తాండ్ర రాంచందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్, నరేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, దివాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, మన్నే విజయ్ ముదిరాజ్, శామ్యూల్, కృష్ణ,వంశీ ,రాజేష్,చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి,ఎమ్మెల్యే

**-కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




నేటిశుభోదయ: తలకొండపల్లి (ఏప్రిల్ 10):రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం తలకొండపల్లి మండలంలోని దేవకీ గార్డెన్ లో తలకొండపల్లి మండలానికి చెందిన 84 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు,ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా




ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే, తాసిల్దార్ రమేష్, లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ బస్ డిపో 2 వద్ద డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం

**పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్..**




మియాపూర్ నేటి శుభోదయ .:శుక్రవారం రోజు మియాపూర్ బస్ డిపో వద్ద ఆర్.టి.సి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షులు కాంతి కిరణ్,ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు కాంచన కృష్ణ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ ఫౌండర్ థామస్, యూనియన్ సెక్రటరీ యాదయ్య, విజిలెన్స్ ఆఫీసర్ మహంకాళి, డిపో మేనేజర్ వెంకటేష్, డిపో సెక్రటరీ లక్ష్మయ్య , ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు నాగరాజు, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు లతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మనకు ఎంతో గర్వకారణమన్నారు, అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సిద్ధాంతమని, ఆయన మనకు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలను అందించిన మహనీయుడని , శిక్షణ పొందండి, పోరాడండి, సంఘటితమవండి అనే ఆయన సందేశం నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి అపారమైనదని , అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు, ఆయన విగ్రహం ఒక శిల్పం కాదని, ఆయన ఆశయాలకు ప్రతీకని, ఆయన జీవితం దేశానికి ఆదర్శమని, అంత గొప్ప వ్యక్తిని ఓడగొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని,అనేక రకాలుగా వివక్షకు గురిచేశారన్నారు, దేశం మంతా ఒక్కటిగా ఉండాలనే ఆయనే సిద్ధాంతాలను అమలు చేస్తున్నది ఒక్క బీజేపీ మాత్రమేనని, మన కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే కాకుండా అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి ఆయనకు గౌరవించిందన్నారు,2018 లో ఆగిపోయిన విగ్రహ ఆవిష్కరణ మరల ఈరోజు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, వేణు గోపాల్ యాదవ్, గణేష్ ముదిరాజ్, విజయేందర్, పద్మ, శ్రీనివాస్ యాదవ్, జె.శ్రీనివాస్, సురేష్, రాము, శ్రీనివాస్, చందు, ఆంజనేయులు, పట్టాభిరామ్, భాష శివా, మన్యం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సోమశిల శ్రీశైలం హెలికాప్టర్ ప్రయాణానికి హైకోర్టు బ్రేక్

**మెట్రోలో ప్రయాణించిన మంత్రి "జూపల్లి" హైకోర్టు స్టే తో ఎగురని హెలికాప్టర్ పరేషాన్ లో పర్యాటకులు**





మహబూబునగర్ వనపర్తి జిల్లా నేటి శుభోదయ ఏప్రిల్ 10 :నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని పవిత్ర పుణ్యక్షేత్రం సోమశిల నుంచి వయా శ్రీశైలం హైదరాబాద్ వరకు తెలంగాణ పర్యాటకశాఖ ఈనెల 9 నుంచి ప్రారంభం చేయబోయే హెలి టూరిజం పర్యటన హైకోర్టు బ్రేకు వేసింది. సోమశిల లోని ద్వాదశ జ్యోతిర్లింగాల తో కొలువైన శ్రీ లలితాంబికా సోమేశ్వర క్షేత్రం తో పాటు శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవారి దర్శనం దర్శనం అక్కడి అందాలు చూడదగ్గ ప్రదేశాలను పర్యాటకులకు టూరిజం శాఖ హెలికాప్టర్ ద్వారా వీక్షించే అవకాశం కల్పిస్తున్న సందర్భంలో సోమశిల దగ్గర హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టం జరుగుతుందని ఈ విషయం పైన కొల్లాపూర్ బిజెపి నాయకుడు ఏ సుధాకర్ రావు తో పాటు ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ముందస్తు రైతుల అనుమతి లేకుండా ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయంగా అక్రమంగా అధికార పార్టీ నాయకులు మంత్రి అధికారులను అడ్డం పెట్టుకొని బలవంతంగా రైతుల భూములను హెలికాప్టర్ కోసం నిర్మాణం చేపల విషయం పైన పోరాటాలు చేశారు. రైతులకు న్యాయం చేయాలని పోరాటం చేసినప్పటికీ సంబంధిత అధికారులు న్యాయం చేయకపోవడం మూలంగా చివరకు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం వల్ల హైకోర్టు రైతుల అనుకూలంగా స్టే విధిస్తూ ఆదేశాలను జారీ చేసింది. దీంతో టూరిజం హెలికాప్టర్ ప్రయాణానికి తూట్లు పడ్డాయి. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించే వనరులు ఉన్నప్పటికీ నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఆర్థికంగా వెనుక పడుతున్న ఈ ప్రాంతంలో మామిడి పరిశ్రమతో పాటు కాగితపు పరిశ్రమ, చేపల పరిశ్రమ, తదితర ఉపాధి కల్పించే పరిశ్రమలను నెలకొల్పకుండా ధనవంతుల కోసం శ్రీమంతుల కోసం గాలి మోటర్ ప్రయాణం కోసం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం పట్ల ఈ నియోజకవర్గంలోని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గాలి మోటార్ ప్రయాణం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగం లేదని ఒక్కొక్కరికి 1,30,000 టికెట్ తో ఈ ప్రయాణం సామాన్యుడు చేసే పరిస్థితి లేకపోయినప్పటికీ టూరిజం శాఖ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అంతర్యం ఏముందని ప్రశ్నలు వస్తున్నాయి. సోమశిల లో హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం నిర్మాణం చేస్తున్న భూములు రైతులు కష్టపడి సంపాదించుకున్న వ్యవసాయ భూములు జీవనోపాధి కల్పించే స్థిరాస్తులు కోల్పోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో హైకోర్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ గాలి మోటర్ ప్రయాణం నిలిచిపోవడంతో ఒక్కసారిగా ఈ ప్రాంత ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. టూరిజం హెలికాప్టర్ ప్రయాణం రద్దు కావడంతో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాదులోని మెట్రో రైల్లో ప్రయాణిస్తూ మరొకసారి ప్రయాణికులను అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. కొల్లాపూర్ ప్రాంతంలో హెలికాప్టర్ ప్రయాణం రద్దు కావడం మంత్రి మెట్రోలో ప్రయాణించడం వల్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకులు డిమాండ్ చేస్తున్నారు. తరాలు మారిన ఈ ప్రాంత ప్రజల తలరాతలు మారడం లేదని ప్రజలు అంటున్నారు. అన్ని వనరులు ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ప్రాంతాన్ని గతంలోని వెలమ దొరల పాలనలో అభివృద్ధిలో వెనక్కి నెట్టివేయబడింది. దేశానికి స్వాతంత్ర సిద్ధించిన తర్వాత 60 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పాలనలో సురభి వెలమ దొరల పాలన కొనసాగిందని నేటికి కూడా ఈ ప్రాంతంలో బహుజనులు అత్యధికంగా ఉన్నప్పటికీ రాజకీయాల్లో ముందుకు రాణించలేక పోతున్నారని చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బహుజనులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే విధంగా పాలక ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు మొదలు పెట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమీర్ పేట్ లో మన్నాన్‌పల్లి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ లైట్స్ ప్రారంభం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండలపరిధిలోని అమీర్ పేట్ గ్రామంలో స్ట్రీట్ లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ శాఖ అధ్యక్షుడు మన్నాన్‌పల్లి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన సదుపాయాల విస్తరణలో భాగంగా స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మండల మాజీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ వర్కల యాదగిరి గౌడ్, కేజే ప్రసాద్ హాజరయ్యారు. అలాగే ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు ఆవుల రఘుపతి, గ్రామ వార్డు సభ్యులు దప్పు జనార్ధన్, ఎండి షఫీ, మంచినీళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దప్పు నరసింహ, వర్కల సత్తయ్య గౌడ్, వర్కల నరేందర్ గౌడ్, ఎర్ర శంకరయ్య, కమ్మరి యాదయ్య, గల్లా శ్రీకాంత్, దప్పు జంగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్, వర్కల రమేష్ గౌడ్, ఎర్ర చంద్రమోహన్, తాళ్ల రమేష్ గౌడ్, నీరటి మల్లేష్, గల్లా అనిల్, కుర్వ శివకుమార్, కంది వినయ్, సిహెచ్ అనిల్, సిహెచ్ బాలు, తొంట సంతోష్, సిహెచ్ శ్రీకాంత్, ఆవుల ఆనంద్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, (నేటి శుభోదయ),ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మరియు హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనిమన్ జన్మదిన సందర్భంగా ప్రపంచ యోగ దినోత్సవం భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ అవగాహనా శిబిరం మరియు ఆయుర్వేద, హోమియో మరియు యునాని వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంని అనేక మంది రోగులు సద్వినియోగపరుచుకున్నారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా. తుకారం రాథోడ్, అదనపు జిల్లా అధికారి డా. సైదులు, ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఒ డా. రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వరరావు, డాక్టర్లు రాజేందర్, లావణ్య, ఉషారాణి, జయ, వెన్నెల, పూజ,,రాజేష్, పారామెడికల్ సిబ్బంది, యోగ బోధకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం! సర్పంచ్ శేఖర్ యాదవ్

**జులపల్లి లో మెడికల్ క్యాంపు విజయవంతం సర్పంచ్**

**-జులపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్**



నేటిశుభోదయ:తలకొండపల్లి(ఏప్రిల్ 10): తలకొండపల్లి మండలం జులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జులపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపులో పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ క్యాంపులో వైద్యులు రోగులను పరీక్షించి,అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. మహిళలు,వృద్ధులు,పిల్లలు ఈ సేవలను వినియోగించుకున్నారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ,వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స పొందడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యులు జగదీష్ గౌడ్,ఏ ఎన్ ఎం సునీత , ఎం ఎల్ ఎచ్ పి లావణ్య, నర్సులు,ఆశలు గ్రామ పెద్దలు, సిబ్బంది,మరియు ఇతర తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడికి చెక్ ఆరోగ్యానికి యోగా బెస్ట్ మార్గం ఎంపీడీఓ పిలుపులి



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేటలో నిర్వహించిన యోగా,ధ్యానం కార్యక్రమంలో ఒత్తిడిని తగ్గించడానికి యోగా ఉత్తమ మార్గమని ఎంపీడీఓ జీ. రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఒక గంట యోగా,ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. యోగా ద్వారా శరీరంలోని అన్ని అవయవాలకు శక్తి లభిస్తుందని, మానసిక ధైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. వైద్యాధికారి నికిత, ఆయుష్ వైద్యుడు డా. ముర్తుజ యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగ మాస్టర్లు శ్రవణ్, సుందరపూరలతో కలిసి పాల్గొన్న వారికి యోగా ఆసనాలు ప్రదర్శించారు.



వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెవెన్యూ వాట ఎంత. ప్రజా ప్రతినిధుల వాటా ఎంత

**రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎప్పటికి రాడు.**
**- ఏజెన్సీలో మట్టి మాఫియా దందా**
**- నేను ఆదివాసిని నన్నేమీ చేయలేవు అంటూ ఛాలెంజ్లు**
**- అడ్డొస్తే తొక్కిస్తా.. ప్రశ్నిస్తే చంపేస్తా...??**
**- నియోజకవర్గ వ్యాప్తంగా విలేకరులు నా చెప్పు చేతల్లో ఉంటారు**
**- ముడుపులు చెల్లించే మట్టి దందా చేస్తున్న ఆదివాసీ మట్టి మాఫియా డాన్**

కొత్తగూడెం, నేటి శుభోదయ :::రెవెన్యూ అధికారులకి ముడుపులు చెల్లించే మట్టిని భారీ యంత్రాలతోటి తవ్వి ట్రాక్టర్లతో మట్టిని తోలుకుంటున్నామని నా ఏజెన్సీ ప్రాంతంలో నా ఇష్టాను తీరుగా నేను ప్రవర్తిస్తానని మాఫియా ముఠా యజమాని చెప్పుకొస్తూ ఉండటం ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృత వినూత్న వాతావరణం ఏర్పడింది.

### - ఏజెన్సీ చట్టాలు ఏమైపోయాయి

కాపాడాల్సిన అధికారులే కాసులకు కక్కుర్తి పడి కళ్ళు మూసుకుంటా ఉండటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అక్రమార్కుల ఇష్టారాజ్యంగా మారింది. రాజ్యాంగం ప్రకారం ఏజెన్సీ చట్టాలను వన్ బై 70 యాక్ట్ ప్రకారం కొనసాగించాల్సిన తీరును ఏకంగా ఆదివాసీలే ఏజెన్సీ ప్రాంతంలో భ్రష్టు పట్టిస్తూ ఉండటం చర్చనీయాంశమైంది.

### - దిక్కున చోట చెప్పుకో నన్నేం చేయలేవు

తిండి నిద్రాహారాలు మాని అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజల కోసం అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో నిరంతరం కృషి చేస్తున్న జారే ఆదినారాయణ సొంత మండలంలోనే అక్రమార్కులు ఎమ్మెల్యే అనుచరులమని చెప్పుకొస్తూ ప్రభుత్వ ఆదాయాలకు, ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ ఎమ్మెల్యే కి కూడా ముడుపూలు చెల్లిస్తున్నాము, అని చెప్పుకొస్తూ ఎమ్మెల్యేని మట్టి మాఫియా లో పార్ట్నర్ గా చేయటం ప్రస్తుతం అధికార పార్టీ నాయకులకు తీవ్ర భావోద్వేదమే మిగులుతుంది.

### - ఎమ్మెల్యే నే చేయిస్తున్నారా...

ప్రస్తుతం మండలంలో రహదారుల వెంట ప్రభుత్వ అధికారులు నాటిన మొక్కలు భూగర్భ జలాలు ఇంకిపోవటంతో అక్కడక్కడ మృత్యువాత పడ్డ భారీ వృక్షాలను సైతం అనేకంగానే దమ్మపేట మండలంలో ప్రత్యక్షమవుతున్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా భూముల్లో మట్టి కోసం భారీ స్థాయిలో గుంతలు పెట్టడం వల్లే భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూగర్భ జలాల ఉన్నతాధికారులు సర్వే నివేదికంగానే అనేకసార్లు స్పష్టం చేశారు.

### - అక్రమలచోటకు గిరిధర్ వస్తారా రారా

స్థానికులు ప్రత్యక్షంగా అనేకసార్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ కు మట్టి దందా ను అరికట్టాలని ఫిర్యాదు చేసినప్పటికీ ఒక్కసారి కూడా వచ్చి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని స్థానికులు ప్రస్తుతం అంకంపాలెంలో గుసగుసలాడుతున్నారు. ముందస్తుగానే రెవిన్యూ ఇన్స్పెక్టర్ కు భారీ స్థాయిలో జేబులు నింపారని వాస్తవాలు కూడా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. అందుకే ఆర్ఐ రాడు, వచ్చినా పట్టుకో లేడు, అన్న శరణ గీతాలు ప్రస్తుతం మండలంలో సుప్రభాతంలా ఆ నోట ఈ నోట వినిపిస్తూనే ఉన్నాయి.

### - నా ఏజెన్సీ నా ఇష్టం నేనే ఆదివాసి

నన్నెవరూ ఏమీ చేయలేరని చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ప్రతి ఒక్కరికి ముడుపులు చెల్లించే దందా నడప గలుగుతున్నానని, ఏజెన్సీలో ఆదివాసి అవటంవల్ల మట్టి మాఫియా దందా నా ఒక్కడికే సాధ్యమని, ఆదివాసీ నాయకులు సైతం నాకు అండగా ఉన్నారని, మాఫియా యజమానులే చెప్పుకొస్తున్నారు.

### నిజంగా ఇందిరమ్మ ఇల్లు ఇంకా ఉన్నాయా

ఇందిరమ్మ, ఇందిరమ్మ, ఇందిరమ్మ, ఇందిరమ్మ అనుకుంటా అధికార పార్టీ ప్రతినిధి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్లు చెప్పుకుంటూ ఇంద్రమ్మ ఇళ్ల కోసం మట్టిని తరలిస్తున్నామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.



### - ప్రశ్నిస్తే చంపేస్తా...! అడ్డొస్తే తొక్కిస్తా.....

ప్రశ్నించిన సామాన్యులను సైతం బెదిరింపులకు పాల్పడుతున్న సందర్భాలు అంకంపాలెం పంచాయతీలో అనేకంగానే ఉన్నాయి. స్థానిక సర్పంచ్ తెలిసే ఇందిరమ్మ ఇళ్ళకు మట్టి సరఫరా జరుగుతుందా, లేక మనకెందుకులే ఆనుక్కొని వదిలేశారా, అన్న వాస్తవాలు మాత్రం రానేలేదు.

సెక్రటరీ ఎందుకు లేరు, పంచాయతీ కార్యదర్శికి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధం లేదా అన్న పరిణామాలు కూడా వెలుగులోకి రాకపోవడం మండల వాసులు ఆలోచింపదగ్గ విషయంగా మారింది. లేక వీళ్లు కూడా సహకరిస్తున్నారా అన్న అనుమానాలు అంకంపాలెంలో స్పష్టమవుతున్నాయి.

### - సిబ్బందిని పంపిస్తాం : తహసిల్దార్

ఇప్పుడే సమాచారం అందింది వెంటనే సిబ్బందిని పంపిస్తామని చెప్పుకొస్తున్న సందర్భంలోనే మట్టి మాఫియా మట్టిని తవ్వుతున్న ప్రాంతం నుంచి పరారైపోయారు, తహశీల్దార్ నే సమాచారం అందించే వరకు పారిపోయారేమో అని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతసేపటికి రెవెన్యూ సిబ్బంది రాకపోవడంతో బయట బాగా ఎండలు ఉన్నాయని చూసి చూసి వేచి చూడలేక స్థానికులు ఇళ్లల్లోకి వెళ్లిపోయి విశ్రాంతి తీసుకున్నారు.

## సీఈఐఆర్ టెక్నాలజీతో 23 మొబైల్ ఫోన్లు రికవరీ

**బాధితులకు అందజేసిన పహాడీషరీఫ్ పోలీసులు**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సాంకేతికతను వినియోగించి పోయిన మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. మొత్తం 23 మొబైల్ ఫోన్లను గుర్తించి తిరిగి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి, రికవరీ చేసిన ఫోన్లను వాటి అసలు యజమానులకు పోలీసు అధికారుల సమక్షంలో అప్పగించారు. తమ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు, ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సాంకేతిక సాయంతో ఫోన్లను వెతికి పట్టుకున్న పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీ నారాయణ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు క్రైమ్ టీంను రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ, శంషాబాద్ జోన్ డిసిపి ప్రత్యేకంగా అభినందించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం పోలీస్ శాఖ కట్టుబాటును చాటుతోందని అధికారులు పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు పోయినప్పుడు లేదా దొంగతనానికి గురైనప్పుడు ప్రజలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సేవలను ఉపయోగించి తమ పరికరాలను బ్లాక్ చేసి తిరిగి పొందేందుకు ప్రయత్నించాలని పోలీసులు సూచించారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే పహాడీషరీఫ్ పోలీసులు, సురక్షిత సమాజ నిర్మాణానికి పౌరులు సహకరించాలని కోరారు.

## అజరామరుడు మహ్మద్ రజబ్ అలీ

**- ఆశయ సాధనకు పునరంకితమవుదాం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తుదిశ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం, సమాజాభివృద్ధి కోసం పనిచేసిన మహ్మద్ రజబ్ అలీ అజరామరుడని సూర్యచంద్రులు ఉన్నంత కాలం ఆయన పేరు నిలిచి ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, ప్రజాప్రతినిధిగా పనిచేసిన రజన్‌అలీ ఆదర్శంగా నిలిచారన్నారు. రజబ్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మహ్మద్ రజబ్ అలీ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన ప్రభుత్వ ఉద్యోగం తృప్తినివ్వలేదని కొంత కాలం ప్రభుత్వ ప్రెస్లో అనువాదకునిగా పనిచేసిన రజన్‌అలీ ఆ తర్వాత ఆంధ్రమహాసభలో చేరారని సురేష్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో జరిగిన రెండు చారిత్రిక ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారన్నారు. ఖమ్మంలో రైలు పట్టాల ఉద్యమానికి రజబ్ అలీ నేతృత్వం వహించారని తెలిపారు. నాగార్జున సాగర్ సాధనోద్యమంలోనూ పనిచేశారన్నారు. సాయుధ పోరాట కాలంలో తుపాకీ పట్టి పోరాడిన ఆయన సుమారు ఐదేండ్ల పాటు జైలు జీవితం గడిపారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా, శాసనసభ పక్షనేతగా, బహుముఖ పదవులలో పనిచేసి ఆయన వన్నెతెచ్చారన్నారు. ఆరు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికై శాసనసభలో తన గళాన్ని పేద ప్రజల కోసం విప్పారన్నారు. పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్న తొలి ప్రతిపాదన మహ్మద్ రజన్‌అలీ దేనన్నారు. మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రజబ్ అలీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సురేష్ పిలుపునిచ్చారు. ఒకపక్క పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలు, మరో పక్క పెరుగుతున్న ఆర్థిక అంతరాల నడుమ సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందని సురేష్ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వాన ప్రజా పోరాటాలు కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేంద్రరెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, వై. సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాటి నిర్మల, కె. శ్రీనివాసరావు, ఎస్కె సైదా, మోహన్రావు, నాయకులు నంబూరి శంకర్రావు, యాకయ్య, దుర్గానాథ్, తదితరులు పాల్గొన్నారు.

## యాడారంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



శామీర్ పేట, ఏప్రిల్ 10:అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యాడారంలో షెక్ అయిషా హైమద్ దంపతులకు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగు నింపుతోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు సొంత ఇల్లు అనే కలను నిజం చేసుకునేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, కౌన్సిలర్లు లింగోళ్ల హనుమాన్ దాస్ గౌడ్, సామల జశ్వంత్ రెడ్డి, గాదె వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, నాయకులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కోడూరి దినేష్, కొమ్ము వినోద్, చిటుకుల రాజశేఖర్ రెడ్డి, లింగోళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కేఎస్ పీపీ 4వ స్నాతకోత్సవం

**.ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ పూర్వ సీఈవో**
**35 మంది పట్టాల ప్రదానం**
**.నలుగురు ప్రతిభావంతులకు బంగారు పతకాలు బహుకరణ**

పటాన్‌చెరు: ఏప్రిల్ 10 ( నేటి శుభోదయ): కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తన నాలుగో స్నాతకోత్సవాన్ని ఏప్రిల్ 10, 2026న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఒక లాంఛనప్రాయ విద్యా ఊరేగింపు (అకడమిక్ ప్రొసెషన్)తో ప్రారంభమై, సందర్భానికి తగ్గ గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించింది.ఈ వేడుకలో నీతి ఆయోగ్ పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో, ఆయన నూతన ఆవిష్కరణలు, సమగ్రత, దేశ నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రజా విధానం, పరిపాలనకు అర్థవంతంగా దోహదపడాలని పట్టభద్రులైన విద్యార్థులను ప్రేరేపించారు.క్షేత్రస్థాయి పరిపాలన ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, భారతదేశ సమాఖ్య నిర్మాణంలో కీలకమైన రాష్ట్రాలు, జిల్లాలతో మమేకమవ్వాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. తయారీ రంగంలో వాటాను పెంచడం, వ్యాపార వ్యయాన్ని తగ్గించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'జన విశ్వాస్' (ప్రజా విశ్వాసం)కు ప్రాధాన్యతనిస్తూ, ఎగుమతులను పెంచడానికి, భారతదేశ ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగు పరచడానికి విశ్వాసాన్ని బలపేతం చేయడం, వ్యాపార పరిస్థితులను మెరుగుపరచడం చాలా కీలకమన్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 46 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని పేర్కొంటూ, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. ప్రపంచ ప్రమాణాలతో భారతదేశ వ్యవసాయ, పారిశ్రామిక పనితీరును బేరీజు వేసుకోవాలని



ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు.బలమైన ఆవిష్కరణ వ్యవస్థ కోసం పిలుపునిస్తూ, పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలని, స్టార్టప్ లకు మద్దతు ఇవ్వాలని, రిస్క్ క్యాపిటల్ ను పొందేందుకు వీలు కల్పించాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారతదేశ ఆశయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ దార్శనికతను సాధించడంలో యువ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. భారతదేశ పురోగతిని గురించి ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలలో వేగవంతమైన పురోగతిని ఆయన ఉదహరించారు. డిజిటల్ చెల్లింపులలో నాయకత్వం, కోడివ్-19 వ్యాక్సినేషన్ల వంటి భారీస్థాయి ప్రజా సేవల పంపిణీని కూడా ఆయన ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి రంగాలలో డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) యొక్క పరివర్తనాత్మక సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. వర్తమాన కాలాన్ని 'భారతదేశ దశాబ్దం'గా అభివర్ణిస్తూ, అమితాబ్ కాంత్ దేశానికి ఉన్న జనాభా పరమైన ఆధిక్యతను ఎత్తిచూపుతూ, పట్టభద్రులు ఆశావాదంతో, నూతన ఆవిష్కరణతో, దేశ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.తొలుత, ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేయడంతో ఈ వేడుక లాంఛనంగా ప్రారంభమైంది. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో, పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ అమితాబ్ ను పరిచయం చేశారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు విద్యార్థి ప్రతినిధి సెహజానా కాంట్రాక్టర్ తో ప్రమాణ స్వీకారం ప్రతిని అందించి, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 35 మంది విద్యార్థులకు వారి డిగ్రీలతో పాటు, విద్యా నైపుణ్యాన్ని గుర్తించే మెరిట్ పతకాలను ప్రదానం చేశారు. పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్ లో మొదటి ర్యాంకు సాధించిన అభిజీత్ సుధీర్ రౌత్ కు అధ్యక్షుడి పేరిట నెలకొల్పిన బంగారు పతకం ఇచ్చి సత్కరించారు. ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను సిమ్రాన్ కౌర్ డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. యనమండ్ర మల్లికార్జునరావు స్మారక బంగారు పతకాన్ని అభిజీత్ సుధీర్ రౌత్, అమల్ శుక్లాలకు సంయుక్తంగా ప్రదానం చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా సంతకం కోసం డిగ్రీ రికార్డులను సమర్పించారు. విద్యార్థి ప్రతినిధి అనుష్క శర్మ స్నాతకోత్సవ ప్రసంగం చేయగా, కేఎస్ పీపీ అధ్యాపకురాలు డాక్టర్ వసుధా కద్దు వందన సమర్పణ చేశారు. కేఎస్ పీపీ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ కూడా పాల్గొన్నారు. పబ్లిక్ పాలసీ, పరిపాలన రంగంలో తమ వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించనున్న పట్టభద్రుల బృందానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది



# గిరిజన ఆదివాసీ గర్భిణుల దుర్భర జీవితం మారేదెన్నడు

**- గాలిలో దీపంలా నిండు గర్భిణీల ప్రాణాలు, చింతకుంట ఆదివాసీ గిరిజనుల కష్టాలు తీరేదెన్నడు**
**- అంబులెన్స్ చేరుకోవటానికి రోడ్డు సదుపాయం లేక, మంచాన్ని డోలిగా మార్చి గర్భిణిని హాస్పిటల్ కు తరలించాల్సిన పరిస్థితి**

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతెపట్టి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన ఆదివాసీ గ్రామమైన చింతకుంట గ్రామానికి సరైన రోడ్డు సదుపాయం లేక నిండు గర్భిణీ అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.చింతకుంట గ్రామానికి చెందిన మడవి నగేష్ భార్య మడవి సావిత్రి ఏడు నెలల గర్భిణిగా ఉండి ఆమె ఆరోగ్యం ఆందోళనకరంగా మారడంతో అంబులెన్స్ కు కాల్ చేసి హాస్పటల్ కి తీసుకు వెళదామని ప్రయత్నం చేస్తే అంబులెన్స్ రావటానికి దారి లేక మంచాన్ని డోలీగా కట్టి అర్ధరాత్రి సమయంలో సుమారు రెండు కిలోమీటర్లు ఆ డోలిని మోసుకొని వచ్చి గర్భిణి ని అంబులెన్స్ లో ఎక్కించాల్సిన పరిస్థితి. అదే గ్రామంలో నిండు గర్భిణీలు సమయానికి వైద్య సదుపాయం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. కనీసం గ్రావెల్ రోడ్డు సదుపాయం ఉండి ఉంటే అంబులెన్స్ చేరుకొని ఎంతో మంది గర్భిణులకు ప్రాణాపాయం తప్పేది. కేవలం గిరిజన గ్రామాలు ఓట్ల సమయంలోనే గుర్తుకు వస్తాయా ఓట్ల సమయంలో హడావుడి చేసి మీ గ్రామాలకు అన్నీ మౌలిక వసతులు కల్పిస్తామని హామీలు ఇస్తారు ఓట్లు అయిపోయిన



తర్వాత మళ్లీ కన్నెత్తి మా గిరిజన గ్రామాల వైపు నాయకులు చూడరని వాపోతున్న గిరిజన గ్రామాల ప్రజలు. గిరిజనుల గ్రామాలు అభివృద్ధికై ఉద్యోగాలు చేస్తున్న అధికారులారా ఒక్కసారి కన్నులెత్తి చూడండి మా గ్రామాల వైపు,భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మా గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజన బిడ్డలు. చింతకుంట గ్రామానికి శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీకి అనుసంధానంగా ఉండే సుమారు 650 మీటర్ల గ్రావెల్ రోడ్డు విషయాన్ని ఇప్పటికే ఐటిడిఏ అధికారుల దృష్టికి స్థానిక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ తీసుకువెళ్లి వినతి పత్రం కూడా అందజేశారు. కానీ అధికారులలో చలనం లేక రోడ్డు పని నిలిచిపోయింది. ఈ రెండు ఆదివాసి గిరిజన గ్రామాలలోని గర్భిణులు, చిన్న పిల్లలు అత్యవసర వైద్య సదుపాయం అవసరమైనప్పుడు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అటవీ మార్గము గుండా ఇలాంటి డోలీలను మోసుకుంటూ హాస్పిటల్ కి పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమయానికి ఏడు నెలల గర్భిణి మడివి సావిత్రి కి వైద్యం అందకపోతే ఆమె పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్న గిరిజన గ్రామస్తులు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి కనీస మౌలిక వసతులలో భాగమైన గ్రావెల్ రోడ్డును ఈ చింతకుంట గ్రామానికి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఆదివాసి గిరిజనులు వేడుకుంటున్నారు.



## తలకొండపల్లి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు విన్నతి


**-మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్**



నేటిశుభోదయ :తలకొండపల్లి(ఏప్రిల్ 10) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలకేంద్రంలోని వివిధ సమస్యలపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విన్నవించిన తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్.శుక్రవారం మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు మండలంలోని అర్హులైన అందరికీ ఇండ్లు ఇవ్వాలని, పంట పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లకు, మరమ్మత్తులు చేయించాలని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని, సి సి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, అధికారుల సమక్షంలో ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్.

## చంద్రికకు 2 లక్షల 50 వేలు ఎల్ఓసీ మంజూరు

**మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు**



మంథని, ఏప్రిల్ -10, నేటి శుభోదయ: మంథని పట్టణానికి చెందిన కంద్రకుంట చంద్రిక అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారా ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి 2 లక్షల 50 వేల ఎల్ ఓ సీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. 2 లక్షల 50వేల ఎల్ ఓ సీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లో

# శేరిలింగంపల్లి జెడ్.సి హేమంత్ బోర్ఖడే సమీక్ష

**అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశాలు..**



సైబరాబాద్ నేటి శుభోదయ .. :సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ ఈరోజు అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు.ముఖ్యమైన నిర్ణయాలుఇంజనీరింగ్ విభాగం: 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి.పార్కులు, క్రీడలు: అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి.టౌన్ ప్లానింగ్: పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ఖాజాగూడలోని ఎం.జె.ఆర్ బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జె ఎన్ టి యు అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు.జంక్షన్ల అభివృద్ధి: ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలి.ట్రాఫిక్ , నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలి.ఫిర్యాదుల పరిష్కారం (గ్రివెన్సెస్): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్షించనున్నారు.అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఉప కమిషనర్ ఎస్ఈ విభాగాల అధికారులు హాజరయ్యారు.

## మారుతీ నగర్ కాలనీ సీసీ రోడ్డు పనులకు గ్రీన్ సిగ్నల్



అమీన్‌పూర్: ఏప్రిల్ 10 ( నేటి శుభోదయ )పటాన్చెరు పరిధిలోని మారుతీ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం కాలనీ వాసులు చేసిన విజ్ఞప్తికి సానుకూల స్పందన లభించింది. కాలనీ ప్రెసిడెంట్ వంశీ ప్రియా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రతినిధులు, కాలనీ సభ్యులు కలిసి పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీలో రోడ్డు సమస్యలను వివరంగా వివరించిన వంశీ ప్రియా రెడ్డి, త్వరితగతిన సీసీ రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన కాట శ్రీనివాస్ గౌడ్ గారు కాలనీ ప్రజలకు హామీ ఇస్తూ, అతి త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ హామీపై కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన కాట శ్రీనివాస్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ కమిటీ మరియు నివాసితుల తరపున ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.కాలనీ అభివృద్ధికి సంబంధించిన మరిన్ని సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్థానిక నాయకత్వం పేర్కొంది.

## ఆయుర్వేద, యునాని, హోమియోపతి

# వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్- 10, నేటి శుభోదయ:ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు100నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు , వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని, ఆయుర్వేదిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్, ఆయుష్ వైద్యులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియం లీగ్ విజేతలుగా సన్రైజర్స్ టీం బహుమతి

**అందజేసిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్**




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. 8వ వార్డు సభ్యులు రాణమ్మ యేసురత్నం కుమారుడు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్.. తన నాయనమ్మ బూర్గుల వెంకటమ్మ జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది . ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్లో సన్రైజర్స్ టీం విజేతలుగా గెలుపొందడం జరిగిందన్నారు.. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.. రెండవ బహుమతిగా సత్యం స్కూల్ రాజిరెడ్డి అందజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో.. కుండే కుమార్, కొర్ర రవి,తోట్ల నరసింహ, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బుర్ర నవీన్ కుమార్ పత్రిక విలేకరులకు తెలియజేశారు

# మచ్చ లేని నిస్వార్థ ప్రజా నాయకుడు




ఏన్కూర్, నేటి శుభోదయ: ఆదర్శ కమ్యూనిస్టు మహ్మద్ రజబ్ అలీ ఆయన 30 వ వర్ధంతిని పురస్కరించుకుని ఏన్కూర్ మండల కేంద్రంలో సీపీఐ ఆఫీసు లో ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ.... మచ్చ లేని,నిస్వార్థ ప్రజా నాయకుడు ఆరు సార్లు ఎమ్మెల్యే గా గెలుపొంది పెద ప్రజల హృ దయల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఆదర్శ కమ్యూనిస్టు. తన జీవితాంతం పెద ప్రజల అభ్యున్నతి కోసం హార్నిశలు కష్టించిన తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. ఆరు సార్లు ఎమ్మెల్యే అయిన స్వంత ఇల్లు లేని నిరాడంబరుడు.ఆయన జీవితం ఒక గొప్ప పుస్తకం ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళడమే ప్రతి కమ్యూనిస్టు కర్తవ్యం.ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మదినేని వెంకన్న , మండల కార్యవర్గ సభ్యులు బోగిన బోయిన నాగేశ్వరరావు,నాయకులు మాదినేని రమేశ్ , సత్యం , నారాయణ ,కాంతమ్మ కిషన్ తదితరులు పాల్గొన్నారు .

## రేషన్ కార్డు మంజూరు చేయించి

# సన్న బియ్యం ఇచ్చిన షాద్నగర్ ఎమ్మెల్యే

**ఎల్లుండి వస్తా రేషన్ బియ్యం ఇస్తా**

**ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 10 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మున్సిపాలిటీలో ఎల్లుండి వస్తా రేషన్ బియ్యం ఇస్తా మాటిచ్చి రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి, రేషన్ బియ్యం ఇప్పించిన ఘనత షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు దక్కింది. రెండు రోజుల క్రితం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వరలక్ష్మి రేషన్ కార్డ్ కోసం ఎమ్మెల్యేను కోరింది.స్పందించిన ఎమ్మెల్యే ఒక్కరోజులోనే మహిళకు రేషన్ కార్డు మంజూరు చేయటంతో పాటు రేషన్ బియ్యాన్ని సైతం పంపిణీ చేశారు. రేషన్ కార్డు ఇప్పిస్తానని మహిళకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం రేషన్ కార్డు ఇప్పించారు. రేషన్ కార్డు అందజేసి సన్న బియ్యం అందించిన ఎమ్మెల్యేకు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వైస్ చైర్మన్ దోలి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్స్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,చంద్రకళ రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచి జగన్, ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి



శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు ఆంజనేయులు గౌడ్,గోవింద్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్, సీనియర్ నాయకులు చిల్కామర్రి నరసింహ, నరసింహ గౌడ్,దేవేందర్ గౌడ్,రాములు గౌడ్,యువ నాయకులు శివకుమార్ గౌడ్, పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్, విక్రమ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అతి గతి లేని పెన్షన్ పడిగపులతో

# పెన్షన్ దారుల ఆవేదన-కర్రెడ్ల నరేందర్ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:) జిల్లాలో ఇప్పటివరకు పలువురు అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ అందకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం పెన్షన్ దారులను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.రైతులకు రైతుబంధు కింద కేవలం రూ.6000 మాత్రమే అందజేస్తూ,ఇటు రైతులను మరియు అటు పెన్షన్ దారులను రెండింటిని మోసం చేస్తున్నారని విమర్శించారు.పెన్షన్ నిధులను రైతులకు మళ్లించడం వల్ల అసలు అర్హులైన పెన్షన్ దారులు నష్టపోతున్నారని అన్నారు.మాటలతో స్వర్గాన్ని చూపిస్తూ,వాస్తవంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని కోరారు.పెన్షన్ సమస్యను తక్షణమే పరిష్కరించి,అర్హులందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కేసీఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

**" నన్ను దేవుడే పంపాడు" అంటూ భావోద్వేగ ఆలింగనం**

**- పాత మిత్రుల కలయిక**



ఎర్రవల్లి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సీనియర్ నేత, మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ప్రత్యర్థులుగా ఉన్న ఈ ఇద్దరు నేతలు, తాజా పరిణామాల నేపథ్యంలో అత్యంత ఆత్మీయంగా కలుసుకోవడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఫామ్‌హౌస్‌కు చేరుకున్న జీవన్ రెడ్డికి కేసీఆర్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు. కేసీఆర్‌ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న ఆయన "అన్నా మీతో కలిసి పని చేయడానికి నన్ను ఆ దేవుడే పంపాడు" అంటూ చేసిన వ్యాఖ్యలు అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచాయి. గతకొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తితో ఉన్న ఆయన, కేసీఆర్ నాయకత్వమే సరైనదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.- పాత మిత్రుల కలయిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో ఇద్దరూ సుదీర్ఘ కాలం పనిచేశారు. చాలా కాలం తర్వాత మళ్ళీ ఒకే వేదికపైకి రావడం విశేషం. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై అసంతృప్తి, రైతు సమస్యలపై కేసీఆర్ పోరాటమే తనను బీఆర్ఎస్ వైపు నడిపించాయని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌తో భేటీ అనంతరం జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించి అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బలమైన నేతగా పేరున్న జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. క్లిష్ట సమయంలో కేసీఆర్ వెంటే ఉంటానని ఆయన స్పష్టం చేయడం తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు దారితీయనుంది.

## అసత్యపు ఆరోపణలు చేస్తున్న వారిపై పరువునష్టం దావ వేస్తా

**8వ డివిజన్ కార్పొరేటర్ మఠం పవన్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :అసత్యపు ఆరోపణలు చేస్తున్న వారిపై పరువునష్టం దావ వేస్తానని,అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లొంగి నాపై తప్పుడు కేసు నమోదు చేశారని కార్పొరేటర్ మఠం పవన్ ఆరోపించారు.శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో సేవ చేస్తూ,ఎన్నికలలో ప్రజల మద్దతుతో గెలిచానన్నారు.నా గెలుపును ఓర్వలేక కావాలని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు.అంతే కాకుండా ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో తనపై మంగళవారం కేసు నమోదు చేశారన్నారు.8 వ డివిజన్ ప్రాంతంలో బిల్డర్ రోడ్డును ఆక్రమించుకొని ర్యాంపు నిర్మాణాన్ని చేపట్టడంతో ఈ విషయంపై నగరపాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.దీంతో నన్ను అవమానించాలనే ఉద్దేశంతో నాపై తప్పుడు కేసు పెట్టించడం జరిగిందని పవన్ ఆరోపించారు.ఈ తప్పుడు ఫిర్యాదుకు ఐదవ టౌన్ ఎస్ఐ వత్తాసు పలుకుతూ నాకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని కార్పొరేటర్ విమర్శించారు.దీనిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు ఫిర్యాదు చేశానన్నారు.ఈ అక్రమ కేసు నమోదు వెనుక అధికార పార్టీ నాయకులతోపాటు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్,మాజీ కార్పొరేటర్,మరొక వ్యక్తి పాత్ర ఉందన్నారు.అక్రమంగా భవనం కడితే నోటీస్ ఇవ్వడం జరిగిందని,తాను డబ్బులు తీసుకున్నట్లు ఆధారాలతో చూపిస్తే దేనికైనా సిద్ధమని,ప్రజల పక్షాన ఉండి సేవ చేస్తే తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు.డివిజన్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పనులు పూర్తి అయ్యేలా పని చేస్తున్నానని,అబద్ధపు మాటలు చెబుతూ నాపై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని అన్నారు.సాక్షాలు ఉంటే చూపించాలని,లేని పక్షంలో వారిపై కోటి రూపాయల పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల రక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

**సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**



అశ్వరావుపేట ఏప్రిల్ 10 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం బాలల సంరక్షణ కోసం ప్రజలంద రూ సమిష్టిగా కృషి చేయాలి మూ క మామిడి సర్పంచ్ కోర్సా ఆదిల క్ష్మి పిలుపునిచ్చారు.ములకలపల్లి గుడ్ షెఫర్డ్ గుడ్ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన విద్యార్థుల తల్లి దండ్రులు మరియు గ్రామ పెద్దల స మావేశంలో ఆమె పాల్గొని మాట్లా డారు.గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా చూడాలి అని బడి ఈ డు పిల్లలందరూ బడికి వెళ్లే విధం గా చర్యలు తీసుకోవాలి అని ఆడ పిల్లలను చదివించడంలో తల్లిదం డ్రులు ముందు ఉండాలని వారిని అన్ని రంగాలలో ముందుకు పోతూ అభివృద్ధి చెందేలాప్రతిఒక్కరి తల్లి దండ్రులు బాధ్యతలు తీసుకోవాల ని తెలియజేశారు.అనంతరం పాఠ శాల హెచ్ఎం స్వరూప భవాని అం గన్వాడీ టీచర్ రమాదేవి ఆశా కా ర్యకర్త వరలక్ష్మి వార్డు సభ్యులు త నం పావని సంస్థ సభ్యులు సుజా త మరియు సాగర్ గ్రామ పెద్దలు లతో సమావేశం నిర్వహించి బాల ల సంరక్షణ చేపట్టవలసిన కార్యక్ర మాలపై చర్చించారు.

## పోటు రంగారావుపై అక్రమ 'ఉపా' కేసును ఎత్తివేయా

**సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్**




అశ్వారావుపేట ఏప్రిల్ 10 (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలం గాణరాష్ట్ర కార్యదర్శికామ్రేడ్ పోటు రంగారావుపై జాతీయదర్యాప్తు సం స్థ కుట్రపూరితంగా నమోదు చేసిన 'ఉపా' కేసును తక్షణమే ఎత్తివేయా లని ఆపార్టీఅశ్వారావుపేట మండ ల కమిటీ డిమాండ్ చేసింది.ఈ మే రకు శుక్రవారం అశ్వారావుపేటలో పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,మండలకార్యదర్శి వాసం బుచ్చిరాజుసంయుక్త ప్రకటన విడు దల చేశారు. ప్రజా గొంతుకను నొక్కే ప్రయత్నంఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన నిరంకుశ పో కడలతో ప్రజాస్వామ్యవాదుల గొం తునొక్కే ప్రయత్నంచేస్తోందని మం డిపడ్డారు. గత 50 ఏళ్లుగా పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా రాజ్యాంగబద్ధంగా, బహి రంగంగా ప్రజా ఉద్యమాలు నడు పుతున్నారని వారు గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడి హక్కుల కో సం పోరాడుతున్న నాయకుడిపై అ క్రమ కేసులు బనాయించడం అప్ర జాస్వామికమని,రాజ్యాంగ పరిధి లో ఉంటూ ప్రభుత్వాల వైఫల్యాల ను ప్రశ్నించడం నేరం ఎలా అవు తుంది?" అని వారు నిలదీశారు. విచారణ నోటీసులపై ఆగ్రహం ఉపా చట్టం కింద కేసు నమోదు చే సిన ఎన్ఐఏ, ఈ నెల 22వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీ సులు జారీ చేయడంపై నేతలు తీ వ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు.కేంద్ర ప్ర భుత్వం అనుసరిస్తున్న మతోన్మా ద, ఫాసిస్టు విధానాలను ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి, ఉక్కుపాదంతో అణచివేయా లని చూడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్య వాదులకు పిలుపుకేంద్ర దర్యా ప్తు సంస్థలను అడ్డు పెట్టుకుని సాగి స్తున్న ఈ అప్రజాస్వామిక చర్యల ను ప్రజలు, మేధావులు, ప్రజాస్వా మికవాదులు ముక్తకంఠంతో ఖం డించాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే పోటు రంగారావుపై పెట్టి న అక్రమ కేసులను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు.

## స్త్రీ శిశు సంక్షేమ పథకాల అమలు లో

# అంగన్వాడీ సిబ్బంది ది ముఖ్య పాత్ర

**ఎమ్మెల్యే జారె**




అశ్వరావుపేట ఏప్రిల్ 10 (నేటి శుభోదయ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం కొత్తగూడెం జిల్లాకలెక్టర్ కార్యాల యంలోరాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శా ఖల మంత్రివర్యులు శ్రీమతిధనసరి సీతక్క (అనసూయ) సమక్షంలో, జిల్లాకలెక్టర్ అంకిత్ అధ్యక్షతన అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు తో కలసిముఖ్య అతిథిలుగా పాల్గొన్నారుఈ సందర్భంగా మా ట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది గ్రా మాల్లో చిన్నపిల్లలు, గర్భిణీలు, బా లింతలకు అందిస్తున్న సేవలు ఎం తో కీలకమని అన్నారు ప్రభుత్వం అందజేస్తున్న ఈ స్మార్ట్ ఫోన్ల ద్వా రా పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్య కు సంబంధించిన వివరాలు సుల భంగా నమోదు చేసి, ప్రభుత్వానికి వెంటనే చేరవేయవచ్చని తెలిపా రు దీంతో సేవలు మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని పేర్కొన్నా రు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మ హిళా శిశు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పలు పథకాలను అమలు చేస్తోందని అంగన్వాడీ సి బ్బంది ఆ పథకాల అమలులో ము ఖ్య పాత్ర పోషిస్తున్నారని కొనియా డారు అందించిన స్మార్ట్ ఫోన్లను స ద్వినియోగం చేసుకొని సేవలను ఇంకా సమర్థంగా అందించాలని సూచించారు

## పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలి**



ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ఏప్రిల్ -10 నేటి శుభోదయ:పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ , జిల్లాలోని మంథని, గోలివాడ గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని, పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల మంది భక్తులు వస్తారనే అంచనా తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణ కట్ట, పిండె ప్రధానం చేసే స్థలం ఏర్పాటు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ & ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంథని పట్టణంలోని అన్ని దేవాలయాలకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి విడుదలైన ఫెంటామైన్ మై కోహిల్ ఉత్పత్తులు


**ఘనంగా ప్రారంభించిన హే రాంబ ఇండస్ట్రీస్ నిర్వాహకులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 10 :, ఫెంటామైన్, మహికోల్ ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేశారు. హైదరాబాదులోని బొమ్మరాస్ పేట, షామీర్పేటలోని లియోనా హోలీ స్టిక్ డెస్టినేషన్ రిసార్ట్ నందు శుక్రవారం నిర్వాహకులు గ్రాండ్ ఈవెంట్లో పెంటమైన్ మైకోహిల్ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే శెట్టి మాట్లాడుతూ పంట పోషక విభాగం ప్రపంచవ్యాప్తంగా అలాగే భారత దేశంలోని 15% పైగా వార్షిక సమగ్రత వృద్ధి రేటుతో అభివృద్ధి చెందుతుందన్నారు ఈ రంగంలో మా ప్రవేశం ముందడుగు ఉంటుందని వచ్చే మూడు సంవత్సరాలల్లో ఈ విభాగం నుంచి వేగవంతమైన వృద్ధికి లక్ష్యంగా పెట్టుకుంటామని అన్నారు ప్రపంచ స్థాయి పరిశోధన మరియు అభివృద్ధి ఆధునిక తయారులతో స్వయంగా రైతులే ప్రపంచస్థాయి పరిష్కారం అందించడమే మా లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ హెరాంబా ఇండస్ట్రీస్, ఆర్కే శెట్టి మేనేజింగ్ డైరెక్టర్ హేరంబా ఇండస్ట్రీస్, సతీష్ తివారి వైస్ ప్రెసిడెంట్, సేల్స్ & మార్కెటింగ్ హేరంబా ఇండస్ట్రీస్ తదితరులు, పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల లోని ఎన్ఎమ్ఎమ్ఎస్ హాజరులో భాస్కర్ నాయక్ రికార్డు సృష్టి!

**-ఉపాధి పనుల్లో ముందంజలో మియాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ :చిన్నంబావి మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మూడవత్ భాస్కర్ నాయక్,ఎంఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో విశేష ప్రతిభ కనబరిస్తూ జిల్లాలో గుర్తింపు పొందుతున్నారు. గ్రామంలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడంతో పాటు,ఎన్ఎమ్ఎమ్ఎస్ ద్వారా హాజరు నమోదులో ముందంజలో నిలుస్తున్నారు.నిన్న నిర్వహించిన పనుల్లో జిల్లాలో 1వ స్థానం సాధించిన ఆయనకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, డీఆర్డీవో వనపర్తి వారి ద్వారా రూ.1000 నగదు బహుమతి అందజేశారు. ఈ రోజు నిర్వహించిన పనుల్లో కూడా 2వ స్థానం సాధించి మరోసారి రూ.1000 నగదు బహుమతి అందుకోవడం విశేషం. డీఆర్డీవో ఆదేశాల మేరకు మండల ఏపీఓ ధనుంజయ రాజు ఈ బహుమతిని అందజేశారు.వరుసగా రెండు రోజులు జిల్లా స్థాయిలో అగ్ర స్థానాల్లో నిలవడం ఆయన పనితీరుకు నిదర్శనమని అధికారులు శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ,తో పాటు ఈసీ వెంకటేష్. టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఈశ్వర్, ఈ జిఎస్ కంప్యూటర్ ఆపరేటర్ భాస్కర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, ఎస్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్సై కి మండల బీజేపీ నాయకుల సన్మానం



చిన్నంబావి ఏప్రిల్ 10 వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండలంలో ఇటీవలే నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన రామన్ గౌడ్ను బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి శాలూవా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనుకలి సంపత్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి జింకల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి, వెలగొండ ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, ఉదయ్, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు. హైలెట్ గా దిశ స్టైల్ లో రాయండి

# త్వరలో ఏన్కూరు కు ఐటిఐ కాలేజీ

**ఏన్కూర్ ను అభివృద్ధి చేయాలన్నదే నా ప్రధాన కోరిక.**

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం**

**-వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.**

ఏన్కూర్, (ఎమ్మెస్ గోపాలరావు నేటి శుభోదయం ప్రతినిధి). ::ఏన్కూర్ మండలంలో ఐటీఐ కాలేజ్ ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు మండల వ్యాప్తంగా వడ్లు కొనుగోలు కేంద్రంతోపాటు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, రోడ్డు ప్రారంభోత్సవాలు, సీ ఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతాంగానికి న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏన్కూర్ మండలాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామ ని తెలిపారు. వ్యవసాయ శాఖకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి రైతుల కళ్ళల్లో ఆనందం కలిగించే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని, ఆనాడు మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు సాగర్ కాలువ ను తీసుకురావడంతో ఈ ప్రాంతమంతా సస్య శ్యామలమైందని , గోదావరి నీళ్లతో జూలూరుపాడు, ఏన్కూర్ మండల రైతులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కొనిజర్ల లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ సమక్షంలో ప్రారంభించమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అందించడంతో ఆర్టీసీకి ఈ ప్రభుత్వం పదివేల రూపాయల కోట్లను మహిళా సోదరీమణుల తరపున కట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రవేట్ కార్పోరేట్ స్కూళ్లకు దీటుగా ఏన్కూర్ మండల కేంద్రంలో పబ్లిక్ స్కూలు ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ స్కూల్లో అన్ని సకల సౌకర్యాలు కల్పించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని త్వరలో పబ్లిక్ స్కూల్ ను ప్రారంభిస్తామని అన్నారు. అన్ని మండలాల కంటే దీటుగా ఏన్కూరు మండలాన్ని అభివృద్ధి పరచాలన దే నా కోరిక అని, గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి వెళ్లిపోయిందని తీవ్రంగా విమర్శించారు. అయినప్పటికీ ప్రభుత్వం పై భారం పడుతున్న పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇల్లు పెద్ద ఎత్తున మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమమే పరమావధి గా ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఏన్కూర్



పరిధిలో ఉన్న లింగన్నపేట గ్రామంలో భూమి ఇస్తే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అందరి ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం (నాచారం) నుంచి ఏన్కూర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 47 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం కూడా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఇన్చార్జి ఎంపీడీవో కృష్ణ, ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ, ఏవో నరసింహారావు, ఎం ఈ ఓ నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,మేడ ధర్మారావు, కొప్పుల ప్రభావతి రెడ్డి, తాళ్లూరి నవీన్, మొగిలి నాగరాజు, పూర్ణ కంటి మైసరావు, గిద్ద గిరి సత్యనారాయణ, లెనిన్ మాలోతు నరసింహారావు, లింగన్నపేట సర్పంచ్ ప్రవీణ్ కుమార్, పలు గ్రామాల సర్పంచులు డీఈ,ఏఈలు తదితరులు పాల్గొన్నారు..



## హైస్కూల్ జాగాను కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వమే రక్షించాలి

**పిఎస్ లో స్వయంగా ఫిర్యాదు చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరిస్తూ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ను గులగొట్టడం విడ్డూరంగా ఉంది టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్**

పటాన్ చెరు నేటి శుభోదయ ..:శుక్రవారం రోజు పటాన్ చెరువులోజడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా 1995 బ్యాచ్ పూర్వవిద్యార్థి బైండ్ల కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్తులను, భవనాలను అర్ధరాత్రి వేళ దొంగచాటుగా కూల్చివేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. సర్వే నంబర్ 428లోని ఈ పాఠశాల స్థలంపై హక్కు లేదని దేశ అత్యున్నత న్యాయస్థానం వరకు తీర్పులు ఇచ్చినప్పటికీ, భూబకాసురులు భౌతిక దాడులకు దిగడం చట్టాన్ని ధిక్కరించడమే.

### న్యాయస్థానాల తుది తీర్పులు:

హైకోర్టు (1990) సి ఆర్ పి నంబర్ 3432/1988 ద్వారా వాదులకు హక్కు లేదని స్పష్టం చేసింది.

జిల్లా కోర్టు (1994 , 2005): ఇది ప్రభుత్వ భూమి అని, సాగులో లేని వారికి హక్కు లేదని తీర్పునిచ్చింది.సుప్రీం కోర్టు (06-02-2014): ఎస్ ఎల్ పి. 4906/2014 ద్వారా అత్యున్నత న్యాయస్థానం వాదుల పిటిషన్ను కొట్టివేసి ఈ వివాదానికి శాశ్వత ముగింపు పలికింది ఈ పాఠశాలలో చదువుకుని ఎంతోమంది ప్రజా ప్రతినిధులుగా సర్పంచిగా కార్పోరేటర్లుగా ఎమ్మెల్యేలుగా తీర్చిదిద్దిన



విద్యాలయం మన జడ్పీహెచ్ఎస్ నేడు ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు, స్థానిక పౌర సంఘాలు, విద్యాభిమానులు అందరూ ఏకమై మన పాఠశాల ఆస్తిని కాపాడుకోవాల్సిన సమయం వచ్చింది. ఇది కేవలం ఒక భవనం కూల్చివేత కాదు, మన ఊరి పిల్లల భవిష్యత్తుపై జరుగుతున్న దాడి. మన ఊరి ఆస్తిని, విద్యాలయాలను కాపాడుకోవడానికి పటాన్చెరు పౌరులందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సుప్రీం కోర్టు తీర్పును బేఖాతరు చేసి, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి, వెంటనే అరెస్ట్ చేయాలి. కూల్చివేసిన ప్రహరీ గోడను ప్రభుత్వమే దురాక్రమణకు పాల్పడిన వారిచే యుద్ధప్రతిపాదికన తిరిగి నిర్మింప చేయాలి. పాఠశాలకు స్థలానికి పూర్తి రక్షణ కల్పించాలి. ప్రభుత్వ విద్యా సంస్థల భూములు సమాజ ఆస్తి. వీటి రక్షణ కోసం పటాన్చెరు వాసులంతా ముందుకు రావాలని ఆ స్కూల్లో చదువుకున్న 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కే.సుజాత గారు, బిజెపి సీనియర్ నేత (జిల్లా మహిళా మోర్చా , దిశ కమిటీ సభ్యులు), రాజశేఖర్ రెడ్డి నరేష్ కుమార్ రాజ్ నాగసాని, ఎం రామ్మోహన్ , ఇర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ - నిజామాబాద్ ప్రీమియర్ లీగ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో "నిజామాబాద్ ప్రీమియర్ లీగ్" జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు.ఈ క్రీడా పోటీల ద్వారా ముఖ్యంగా యువకులకు,ప్రజలకు సైబర్ సెక్యూరిటీ,మాదక ద్రవ్యాల నిర్మూలన,ట్రాఫిక్ నిబంధనలపట్ల విస్తృత అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం.ఈ మెగా టోర్నమెంట్ నిర్వహణ కోసం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఎన్ ఎస్ సి చైర్మన్గా,బస్వ రెడ్డి కన్వీనర్గా,కవిత రెడ్డి జనరల్ సెక్రటరీగా ఆర్గనైజింగ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.కమిటీలో జాయింట్ సెక్రటరీలుగా కే.శ్రీనివాస్ రెడ్డి,డా.కే.శిరీష్ కుమార్,రజినీకాంత్,ట్రెజరర్గా కే.సంతోష్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ క్రీడా పోటీలలో భాగంగా మొత్తం ఐదు రకాల ఆటల పోటీలు వాలీబాల్,బాస్కెట్ బాల్,కబడ్డీ,యోగా,క్రికెట్ నిర్వహిస్తున్నారు.వాలీబాల్,బాస్కెట్ బాల్,కబడ్డీ పోటీలు నిజామాబాద్లోని డి ఎస్ ఏ రమన్ మైదానంలో జరగనున్నాయి.ఈ మూడు విభాగాలలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.20,000,రెండవ బహుమతిగా రూ.10,000,మూడవ బహుమతిగా రూ.5,000 అందజేయబడును.కబడ్డీ పోటీలు కేవలం పురుషులకు మాత్రమే పరిమితం.యోగా పోటీలు సుభాష్ నగర్లోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో నిర్వహించబడతాయి.ఇందులో అండర్-14,అండర్-18,18 ఏళ్లు పైబడిన బాలబాలికలకు మొత్తం 6 క్యాటగిరీలలో 18 బహుమతులు ఉంటాయి.యోగా విభాగంలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.3,000,రెండవ బహుమతిగా రూ.2,000,మూడవ బహుమతిగా రూ.1,000 అందజేయబడును.క్రికెట్ పోటీలు కంటేశ్వర్లోని మహిళా డిగ్రీ కళాశాల మైదానంలో 12 ఓవర్ల ఫార్మాట్లో హార్డ్ టెన్నిస్ బాల్తో నిర్వహించబడును.క్రికెట్ ఎంట్రీ ఫీజు రూ.5,000 కాగా,కేవలం మొదట నమోదు చేసుకున్నటీములకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుంది.క్రికెట్ విజేతలకు భారీ స్థాయిలో మొదటి బహుమతి రూ.1,00,000,రన్నరప్కు రూ.50,000 నగదు బహుమతి ప్రకటించారు.క్రికెట్ క్రీడాకారులు సొంతంగా తెలుపు ప్యాంట్,తెలుపు బూట్లు తెచ్చుకోవాలి,నిర్వాహకులు కేవలం టీ-షర్టులు మాత్రమే అందిస్తారు.ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు తేదీ 11-04-2026 నుండి తేదీ 17.04.2026 సాయంత్రం 5:00 గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలి.పోటీలకు సంబంధించిన డ్రా 18-04-2026 మధ్యాహ్నం 2:00 గంటలకు




తీయబడును.ఈ టోర్నమెంట్ కేవలం నిజామాబాద్ జిల్లా నివాసులకు మాత్రమే అవకాశం ఉండటంతో,క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ వెంట తీసుకురావాలి.యోగా పోటీదారులు వయస్సు ధృవీకరణ కోసం స్కూల్ బోనఫైడ్ లేదా ఎస్ ఎస్ సి మెమో సమర్పించాల్సి ఉంటుంది.టోర్నమెంట్ సమన్వయకర్తలుగా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బి.పవన్ కుమార్ (9701177144),కబడ్డీ కోచ్ ప్రశాంత్ బాధ్యతలు చేపట్టారు.జిల్లాలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.పై క్రీడల యొక్క ఇన్చార్జి పేర్లు,ఫోన్ నంబర్స్. వాలీబాల్ - బి.మల్లేష్ గౌడ్ (9440711635),బాస్కెట్ బాల్ బి.నరేష్(9440404424), కబడ్డీ -ఎం.ప్రశాంత్ (9866770889),యోగా - సంగీత (9848420803),గంగాధర్ (8074982200),క్రికెట్ - సురేష్ కుమార్ (9849202586),విక్రమ్ ( 9493309972)లను సంప్రదించాలి అని తెలిపారు.



## ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ పనితీరును పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు వీలుగా ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు.దీని పనితీరు,ప్రయోజనాల గురించి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు.చిట్టచివరన ఉండే ఆవాసాలకు కూడా తాగునీరు చేరుకునేందుకు ఈ విధానం దోహదపడుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అనంతగిరి,పోచారం గ్రామాలకు సైతం తాగునీటి సరఫరా కోసం ఇదేతరహా ఏర్పాట్లు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ప్రతి ఆవాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా అయ్యేలా పక్కాగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు.కలెక్టర్ వెంట ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ లు రాకేష్,స్వప్న తదితరులు ఉన్నారు.

# పని భారమా, పాలకుల ఒత్తిడా

**- యాదృచ్ఛికమా, గందరగోళమా**

**- చిరుద్యోగి సెల్ మూగబోవటానికి కారకులు ఎవరు**

ఖమ్మం, తల్లాడ, నేటి శుభోదయ ::: నవ సమాజ నిర్మాణంలో భాగస్వామి అవ్వడం కోసం చట్టానికి లోబడి, నీతికి కట్టుబడి అవినీతికి దూరంగా నిజాయితీతో నిలిచి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే క్రమంలో కుటుంబానికి దూరంగా కష్టాల ఓడలు సేవ చేస్తూనే సాగిపోయే పయనంలో ఉదయాన్నే ఫైళ్ల మోత తో పరుగు పరుగున బయలుదేరి కాలంతో పోటీ పడుతూ పెన్నుతో పోరాటం చేస్తూ సమస్యల చిట్టాకు పరిష్కార మార్గం వెతుకుతూ ప్రజల నమ్మకాన్ని గెలుచుట కొరకు నిరంతరం ప్రయత్నం చేసేవాడే ప్రభుత్వ ఉద్యోగి. సెలవు లేని శ్రమతో అధికారుల ఒత్తిడితో ప్రజల ఆశలు,ఆకాంక్షల ఉధృతికి చిరునవ్వుతో సమాధానం ఇస్తూ దేశ ప్రగతిలో భాగస్వామ్యులు అవుతుంటారు ఉద్యోగస్తులు. పాతికేళ్ళు కష్టపడి,ఇష్టపడి చదివితే మిగతా జీవితం అంతా సుఖంగా బ్రతకొచ్చు అని ఎంతోమంది ఊక దంపుడు ఉపన్యాసాలు విన్న యువత ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి స్తోమతగా తగ్గట్టు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించుకొని నేటి రాజకీయ వ్యవస్థలో సుఖంగా బతుకుదాం అని ఆశపడితే, కొంతమంది చోటామోటా నాయకుల వల్ల ఆశలు కాస్త అడి ఆశలు అవుతున్నాయి.పని భారమో లేక పాలకుల ఒత్తిడో తెలియదు గాని మండలంలో ఓ చిరుద్యోగి సెల్ మూగబోయింది అనేది విశ్వసనీయ సమాచారం. మండలంలోని ఓ చిన్న గ్రామ పంచాయతీలో నెలకొన్న ప్రభుత్వ భూమి సమస్యపై గ్రామంలో ఆధిపత్యం నిరూపించుకోవడానికి రాజకీయ పార్టీల ఒత్తిడి ఒకవైపు,సరైన పరిష్కార మార్గం చూపకుండా సమస్యను జఠిలం చేస్తూ చిరుద్యోగి పై తమ ప్రతాపాన్ని చూపిస్తున్న పై అధికారులు ఒత్తిడి మరోవైపు వేధిస్తుండగా చేసేదేమీ లేక చరవాణి కి కూడా దొరకకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ మండల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉండటం చూస్తుంటే కావాలనే చిరుద్యోగులను బదనాం చేస్తున్నారా అని అనుమానం రాక తప్పదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా మండలంలో హాట్ టాపిక్ గా మారిన ఓ చిరుద్యోగి చరవాణి మూగబోవటం వెనక ఉన్న కారకులెవరు? ఈ ఘటన యాదృచ్ఛికమా లేక రాజకీయ ఒత్తిడిలా అనే విషయంపై జిల్లా అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరిస్తారా? లేక మండలంలోని చిరుద్యోగులంతా ఏకమై ఇటువంటి ఘటనలు మరళా పునరావతం కాకుండా సంఘటితమై సమస్యను పరిష్కరించుకుంటారా వేచి చూడాల్సిందే.

## పెర్కిట్ మహిళా ప్రాంగణం ఉదంతంపై కలెక్టర్ సీరియస్

**బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :పెర్కిట్ మహిళా ప్రాంగణంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనను కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణిస్తూ,బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ పి.ఇందిర శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ను కలిసి జరిగిన సంఘటన గురించి తెలియజేశారు.గత మార్చి నెల 02 వ తేదీ నుండి 31వ తేదీ వరకు బ్యూటిషియన్ కోర్సులో బాలికలు,యువతులకు మహిళా ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఈ కోర్సులో శిక్షణ అందించిన తాత్కాలిక ఇన్ స్ట్రక్టర్ గా కొనసాగిన స్నేహ,బాలికలు,యువతుల ఫోటోలు,ఫోన్ నెంబర్లను సతీష్ అనే వ్యక్తికి పంపించిందని అన్నారు.దీంతో సతీష్ కొంతమంది యువతులకు ఫోన్ లు చేసి,వాట్సప్ చాటింగ్ ల ద్వారా వేధింపులకు గురి చేశాడని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.బాధిత యువతులు ఈ విషయాన్ని గురువారం రోజున తమ దృష్టికి తేగా,పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించామని తెలిపారు.ఈ ఉదంతంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు.ఈ తరహా చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని,బాధ్యులైన వారిపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.పెర్కిట్ మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందిన యువతులను వేధించిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ తరహా ఘటనలు జిల్లాలో ఎక్కడ కూడా పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు.

## విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం

**: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార**

**పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: విద్యకు, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఎక్కువ నిధులు వెచ్చిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి కూసుమంచి మండలానికి చెందిన 191 మందికి మొత్తం 58 లక్షల 58 వేలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్యానికి, విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా ప్రతి పేదవానికి భరోసా కల్పించి ఆరోగ్య విషయంలో ఎవరికైనా అనారోగ్యం కలిగిన సందర్భంలో పూర్తిగా అండగా ఉండి ఎన్ని కోట్లు ఖర్చు అయినా వెనకడుగు వేయకుండా వెచ్చిస్తున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కంటే రెండు రెట్లు అదనంగా పేదలకు భారం కాకుండా వైద్యానికి ఖర్చు చేస్తూ పేదలకు అండగా ప్రభుత్వం నిలుస్తున్నదని, ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి చేయూత అందిస్తూ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుర్వేద విభాగం నిర్లక్ష్యం

**శిథిల భవనంలో సేవలు**

**- డాక్టర్లు, మందులు లేవని రోగుల ఆవేదన**

**- సరైన వైద్యం అందక రోగుల ప్రాణాలకు ముప్పు**

**- అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎంతో ఆశాజనకంగా ప్రారంభమైన ఆయుర్వేద విభాగం ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్యమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు పది పడకలతో, పంచకర్మ వంటి ప్రత్యేక వైద్య సేవలతో రోగులకు ప్రత్యామ్నాయ చికిత్స అందించిన ఈ విభాగం ఇప్పుడు పేరుకే మిగిలిన విభాగంగా మారిందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా మహమ్మారి రాకముందు ప్రధాన భవనంలో సక్రమంగా నడిచిన ఈ విభాగాన్ని, కరోనా సమయంలో బెడ్ల కొరత కారణంగా ఆసుపత్రి వెనుక భాగంలోని పాత భవనానికి తరలించారు. అయితే అక్కడికి మార్చిన తర్వాత ఈ విభాగం పరిస్థితి క్రమంగా దిగజారుతూ, ఇప్పుడు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయుర్వేద విభాగం నడుస్తున్న భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. గోడలు పగుళ్లు పడటం, పైకప్పు బలహీనంగా మారడం వల్ల ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం రోగులను వెంటాడుతోంది. వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు చొరబడే పరిస్థితి ఉండటంతో, రోగులు చికిత్స కోసం వచ్చి మరింత ఇబ్బందులు పడుతున్నారు. కనీస సదుపాయాలు కూడా లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారయ్యింది. కనీసం కూర్చునేందుకు కుర్చీలు లేకపోవడంతో వృద్ధులు, మహిళలు, రోగులు గంటల తరబడి నిలబడే పరిస్థితి ఏర్పడుతోంది.వైద్య సేవల విషయంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఆయుర్వేద విభాగానికి శాశ్వత డాక్టర్ లేకపోవడంతో గెస్ట్ డాక్టర్లపై ఆధారపడుతున్నారు. వారు ఎప్పుడు వస్తారో తెలియక రోగులు నిరీక్షణలో గడపాల్సి న పరిస్థితి ఏర్పడుతోంది. డాక్టర్ వచ్చిన సందర్భాల్లో కూడా కొంతమంది వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. సరైన పరీక్షలు లేకుండా, సరైన సలహాలు ఇవ్వకుండా రోగులను పంపిస్తున్నారని చెబుతున్నారు.మందుల కొరత సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఆసుపత్రిలో అవసరమైన ఆయుర్వేద మందులు లేవని, బయట ప్రైవేట్ ఆయుర్వేద దుకాణాల్లో కొనుగోలు చేయాలని సూచిస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది పెద్ద భారంగా మారుతుంది. అల్లోపతి వైద్యంపై విరక్తి చెందిన అనేక మంది రోగులు ఆయుర్వేద వైద్యాన్ని ఆశ్రయించాలనుకుంటున్నా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే సరైన సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల వారు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రాచీన వైద్య విధానం ఇంత నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమని ప్రజలు అంటున్నారు.ఈ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ జిల్లా స్థాయి అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ వైద్య సేవలు ఇలా నిర్లక్ష్యం చేయబడటం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని వెంటనే చర్యలు తీసుకోవాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.

ఆయుర్వేద విభాగాన్ని సురక్షితమైన భవనంలోకి మార్చి, శాశ్వత వైద్యులను నియమించి, అవసరమైన మందులను సమృద్ధిగా అందించి, పంచకర్మ వైద్య సేవలను పునఃప్రారంభించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వ యంత్రాంగం, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయుర్వేద విభాగాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ రోజురోజుకూ మరింత బలపడుతోంది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగస్వాములు కావాలి

**సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లతో**

**భేటీలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో సమాచారం చేరడంలో సామాజిక మాధ్యమాలు ఎంతో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ఇన్



ఫ్లుయెన్సర్లు కూడా సంక్షేమ పథకాల అమలులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పురస్కరించుకుని చేపట్టనున్న కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో నిజామాబాద్ జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల సేవలను వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఇన్ స్టాగ్రామ్,ఫేస్ బుక్,యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా గణనీయమైన సంఖ్యలో ఫాలోవర్లు కలిగి ఉన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు ఎంతో ఉత్సాహంతో తరలివచ్చి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....వివిధ వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ మానవీయ కోణంలో,శాస్త్రీయ దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు,ప్రజోపయోగ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు,సన్న బియ్యం పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు,సబ్సిడీపై వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ,వడ్డీ లేని రుణాలు,రైతు రుణ మాఫీ,రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు.దేశంలోనే మరెక్కడా లేని విధంగా ఇంటర్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేయనుందని,ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం కూడా అమలు కానుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు తమ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగస్వాములై వాటి విజయవంతానికి తోడ్పాటును అందించాలని కోరారు.ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఉద్దేశించిన అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని తమదైన శైలిలో ప్రజకు చేరవేయాలని,తద్వారా ప్రమాదాల నియంత్రణకు దోహదపడిన వారు అవుతారని అన్నారు.ఈ నెల 13న గ్రామ పంచాయతీల స్థాయిలో జరిగే గ్రామ సభలతో పాటు,16న జరిగే మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలలో పాల్గొని ప్రజలను చైతన్యపర్చాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములయ్యే సామాజిక మాధ్యమకర్తలకు జిల్లా యంత్రాంగం తరపున తప్పనిసరిగా తగిన గుర్తింపును అందిస్తామని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,డీఈఓ అశోక్,డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,డీపీఆర్ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో ముగిసిన మావోయిస్టు శకం

**- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 42 మంది భారీ లొంగుబాటు**



ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ ::మావోయిస్టు పార్టీకి తెలంగాణలో కోలుకోలేని దెబ్బ తగిలింది. దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న సాయుధ పోరాటానికి తెరదించుతూ పీఎల్జీఏ బెటాలియన్ సభ్యులు భారీ సంఖ్యలో జనజీవన స్రవంతిలో చేరారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి ఎదుట శుక్రవారం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా లొంగిపోయారు. ఈ లొంగుబాటులో అత్యంత ప్రధానమైన వ్యక్తి పీఎల్జీఏ బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు బెటాలియన్ కమాండర్ దేవన్న ఇప్పటికే లొంగిపోవడంతో, కేశాలు నేతృత్వంలో కొనసాగుతున్న ఈ బృందం తాజాగా పోలీసులకు లొంగిపోయింది. వీరితో పాటు డివిజనల్ కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నారు.

### - ఆయుధాల అప్పగింత

లొంగిపోయిన మావోయిస్టులు తమ వెంట తెచ్చిన సుమారు 40 అత్యాధునిక ఆయుధాలను (ఏకే -47, ఇన్ సెస్, ఎస్ ఎల్ ఆర్ వంటివి) డీజీపీకి అప్పగించారు. లొంగిపోయిన 42 మందిలో 41 మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఇటీవల భద్రతా బలగాల కూంబింగ్ తీవ్రతరం కావడంతో, తెలంగాణ సురక్షితమైన ప్రాంతంగా భావించి తెలంగాణ పోలీసులను ఆశ్రయించినట్లు మావోయిస్టులు తెలిపారు.

### - తెలంగాణ ఇక "మావోయిస్టు రహిత" రాష్ట్రం

ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి ఒక చారిత్రాత్మక ప్రకటన చేశారు. "ఈ భారీ లొంగుబాటుతో తెలంగాణలో పీఎల్జీఏ బెటాలియన్ పూర్తిస్థాయిలో కనుమరుగైంది. ప్రస్తుతం రాష్ట్రంలో క్రియాశీలక మావోయిస్టు కేడర్ ఎవరూ లేరు. దీనితో తెలంగాణ ఇప్పుడు పూర్తిస్థాయిలో 'మావోయిస్టు రహిత' రాష్ట్రంగా అవతరించిందని గర్వంగా ప్రకటిస్తున్నాను." అని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణ ఆర్థిక సాయం, పునరావాసం కల్పిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు. అడవుల్లో ఇంకా మిగిలి ఉన్న వారు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మోహన్ భగవత్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగవత్ శనివారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కలిసి ఆయన పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.కందకుర్తిలో కొనసాగుతున్న తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్,అధికారులకు సూచనలు చేశారు.మోహన్ భగవత్ పర్యటనలో భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఏర్పాట్లు,సభా ప్రాంగణం,బారికేడ్లు తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు.ఆర్ ఎస్ ఎస్ చీఫ్ భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని,ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని



అన్నారు.సభా స్థలి వద్ద అన్ని వసతులతో కూడిన అంబులెన్స్,అగ్నిమాపక శకటం,వైద్య బృందం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఏసీపీ శ్రీనివాస్,తహసీల్దార్ శ్రవణ్,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### అతి గతి లేని పెన్షన్లు పడిగపులతో

# బాధపడుతున్న లబ్ధిదారులు



కేశంపేట, నేటి శుభోదయ:రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికీ అనేక మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ విషయంపై కర్రెడ్ల నరేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పెన్షన్ దారులను తప్పుదోవ పట్టిస్తూ, రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు మొత్తాన్ని తగ్గించి కేవలం రూ.6 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు.పెన్షన్ మరియు రైతుబంధు పథకాలను కలిపి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మాటలతో మంచి చూపించి, వాస్తవానికి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు.ఈ పరిస్థితులపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

### శ్రీ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో

# పాల్గొని విజయవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: నేడు (శనివారం) నిర్వహించు జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు (శనివారం) ఉదయం గం.9-00 లకు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలంకరణ నిర్వహించనున్నట్లు, ఇట్టి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు,

వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు

**: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార**

**– రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు**

**– ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో, ప్యాక్స్ గోడౌన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్**




ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ :: రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా వెంకటాపురం గ్రామంలో దేపంగి శ్రీకాంత్, వీరకుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చేగొమ్మ గ్రామంలో ఒక కోటి 52 లక్షలతో నిర్మించిన 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గడిచిన రెండు సంవత్సరాల



మూడు నెలల్లో అన్ని వర్గాల వారికి, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే అన్న మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 20 వేల 670 కోట్లు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేశామని మంత్రి తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి పంటకు ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని,సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు పంపకుండా పట్టించి పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొన్నామని, ఇకముందు కూడా కొంటామని, కొన్న వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో ప్రజా ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్నదని తెలిపారు. రైతులు పండించిన పంట నిల్వ ఉంచాలంటే వాటికి గోదాముల అవసరమున్నదని, సొసైటీ ద్వారా వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీతో రెండు గోదాములు చేగొమ్మలో నిర్మించుకొని నేడు ప్రారంభించుకున్నామని తెలిపారు. రైతులకు భరోసాగా భూ భారతి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మందికి కొత్త పాసు పుస్తకాలను అందజేశామని, ప్రతి అంగుళాన్ని సర్వే చేసి రైతుల పాసు పుస్తకంలో భూమి సర్వే మ్యాప్ ను ప్రింట్ చేసి భవిష్యత్ లో భూమి పంచాయతీలు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను రాబోయే కొద్ది రోజుల్లోనే ఇస్తామని, మూడు, నాలుగో విడతలలో కూడా అర్హులైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని తెలిపారు. ప్రతి సోమవారం కట్టిన ఇంటి లెవెల్ కు అనుగుణంగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రైతులు, ఆడబిడ్డలు ఆత్మ గౌరవంతో బతికేలా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, ప్రతి వర్గాన్ని ప్రభుత్వం ఆదుకుంటూ, భవిష్యత్తులో మరింత అండగా ఉంటుందని తెలిపారు. చేగొమ్మ గ్రామస్తులు కోరిన విధంగా కొండాపురం రోడ్డును రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్మించుకున్న రెండు గోదాములు నేడు మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. 2 గోదాములు ప్రారంభించు కోవడంతో రెండు వేల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీ జిల్లాలో పెరిగి, జిల్లాలో పండించిన పంటకు స్టోరేజ్ వెసులుబాటు వచ్చిందని, వేరే జిల్లాలపై ఆధారపడకుండా సీజన్ కు ముందు గోదాములు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డిసిఓ గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు

**: ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ.**




రాజేంద్రనగర్,ఏప్రిల్ 10(నేటి శుభోదయ):యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో హెల్త్ వీక్ లో భాగంగా శనివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో దామోదర్ రాజనర్సింహ,రహదారులు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు.అదేవిధంగా ప్రజలు నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ..నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి,అనారోగ్య సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని అన్నారు.యోగా సాధన ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి జీవన శైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని పేర్కొన్నారు.దీన్ని ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం,మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు.యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.యోగా ద్వారా వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మెడికల్,హెల్త్ శ్రీమతి క్రిస్టినా చోగ్తూ,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.లలితాదేవి,హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్,డాక్టర్ పూనం,డిపిఓ అక్రమ్, అధికారులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన ఆకారపు వీరాచారి



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత తపాలాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఢైకర్ లెటర్ రైటింగ్ కాంపిటీషన్లో డియర్ లెటర్ టు మై రోల్ మోడల్ అంశంపై నిర్వహించిన లెటర్ రైటింగ్ పోటీలో ఖమ్మం జిల్లాకు చెందిన ఆకారపు వీరాచారి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఆయనకు రూ.25,000 నగదు బహుమతి లభించింది.ఈ సందర్భంగా శుక్రవారం ఖమ్మం పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ వి. వీరభద్రస్వామి వీరాచారిని శాలువాతో సత్కరించి, మెమెంటో మరియు పాస్‌బుక్ అందజేశారు. గెలుచుకున్న బహుమతి మొత్తం వీరాచారి సేవింగ్స్ అకౌంట్‌లో జమ చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ సూపర్టెన్టెండెంట్ వీరభద్రస్వామి మాట్లాడుతూ ఖమ్మం డివిజన్‌కు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్టెండెంట్ సుమన్ గౌడ్, శిరీష, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యోగా,మెడిటేషన్ పై అవగాహన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం యోగ డే,హోమియోపతి డే,ఆరోగ్య దినోత్సవాల ను పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఏడవ అంతస్తులో,పాలిటెక్నిక్ కళాశాల మైదానములో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగా,మెడిటేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని జిల్లా ఆయుష్ విభాగాధికారి డాక్టర్ గంగాదాస్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యోగా,మెడిటేషన్ చేయడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,మన ఇంట్లో వంట గదిలో దొరికే దినుసుల ద్వారా ఆరోగ్యం అన్నారు.అదేవిధంగా ఔషధ మొక్కలపై అవగాహన పెంచుకొని మన చుట్టూ అనేక రకాల ఔషధ మొక్కలు ఉన్నాయని వాటిని మనకు అవసరానికనుగొనంగా ఆయుర్వేద వైద్య నిపుణులచేత సూచనలు తీసుకుంటూ ఔషధాలుగా ఉపయోగించవచ్చు అన్నారు.ఆయుర్వేద యునాని హోమియోపతి మందులు జిల్లా ప్రజలకు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఎటువంటి సందేహం లేకుండా డాక్టర్ల సూచన మేరకు ఉపయోగించవచ్చు అన్నారు.మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జలగం తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రతిరోజు యోగా,మెడిటేషన్ చేయడం ద్వారా ప్రశాంతమైన మనసుతో ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా జీవనం కొనసాగించవచ్చు అన్నారు.అందుకని ప్రతిరోజు మెడిటేషన్ క్రమం తప్పకుండా చేయడం జీవనశైలిలో మార్పును తీసుకురావచ్చు అన్నారు.యోగా డాక్టర్ తిరుపతి,విజయభాస్కర్ తో కలిసి నర్సింగ్ కళాశాల విద్యార్థి నీలచైత యోగ ఆసనాలపై,మెడిటేషన్ పై సాధారణ వ్యాధులపై,అవగాహన కలిగించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పీడియాట్రిషన్ డాక్టర్ శ్రీకాంత్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,నర్సింగ్ సూపరిండెంట్ చంద్రకళ,విజయలక్ష్మి,మాక్లూర్ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు,విద్యార్థినిలు,పురుషోత్తం,రమేష్,ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్మాజ్యోతిరావు పూలే జయింతి వేడుకలు విజయవంతం చేయాలి:ధనుంజయ

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 10(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ ప్రభుత్వ కాలేజ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ శనివారం ఏప్రిల్ 11 ఉదయం 10:00 గంటలకు నివాళులర్పిచనున్నారు.కావున నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మైలార్దేవపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.థనుంజయ కోరారు.**

## నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి


**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి**

**– ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1439 ఇండ్లు, 17 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 24 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 1912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని, 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో గల మున్సిపల్ కార్మికులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జీవనశైలి వ్యాధులు,క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు.

ఈ ఆరోగ్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

మున్సిపల్ కార్మికులందరూ వైద్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని,ఏ కార్మికుడు కూడా అనారోగ్యానికి గురి కావద్దని ఈ సందర్భంగా తెలియజేశారు.డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ..

మున్సిపల్ కార్మికులు శారీరక పరిశుభ్రత పాటిస్తూ పోషకాహారం తీసు కోవాలని,ముఖ్యంగా గుండె జబ్బులు,మధుమేహం,క్యాన్సర్ లాంటి జీవనశైలి వ్యాధులను ముందే గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు.అదేవిధంగా క్షయ వ్యాధికి గురికాకుండా చక్కని పోషక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు.మున్సిపల్ కార్మికులందరికీ ఎక్స్రేల ద్వారా క్షయ నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవంతి,లక్ష్మణ్,నరేష్,శ్యామల,క్షయ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## నాగిరెడ్డి గూడ గ్రామంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి దేవాలయానికి 51,000 వేల రూపాయలు విరాళం

**:నర్కూడ మెండే కుమార్ యాదవ్.**



రాజేంద్రనగర్,ఏప్రిల్10(నేటి శుభోదయ):సనాతన ధర్మం కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని నర్కూడ గ్రామానికి చెందిన మెండే కుమార్ యాదవ్ తెలిపారు.శుక్రవారం దేవాలయ నిర్మాణానికి 51,000 వేల రూపాయలు విరాళం మొయినాబాద్ మండలం నాగిరెడ్డి గూడ గ్రామంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి దేవాలయానికి శంషాబాద్ మండలంలోని గ్రామానికి చెందిన నర్కూడ గ్రామానికి చెందిన మెండే కుమార్ యాదవ్,శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు 51000 నగదు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మల్లన్న స్వామి దేవాలయం నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు.దేవాలయాన్ని అత్యంత అద్భుతంగా నిర్మించాలన్నారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజు యాదవ్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 19న తెలంగాణ మోడల్ స్కూల్స్ -ప్రవేశ పరీక్ష

రాజేంద్ర నగర్,ఏప్రిల్10(నేటి శుభోదయ):ఏప్రిల్ 19న పాలమాకుల మోడల్ స్కూల్లో 2026 -27 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష జరగనుంది.ఈ నెల ఏప్రిల్ 19 న 6 నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి.రజనీ కుమారి వెల్లడించారు.అభ్యర్థులు హాల్ టికెట్స్ అధికారిక వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలియచేశారు.పరీక్షా సమయం 6 వ తరగతి ఉ.10 గం -12 గం వరకు,7 నుండి 10 తరగతులకు మ: 2 గం-4 గం వరకు ఉంటుందని తెలిపారు.

## ప్రతి చిన్న విషయాలపై ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టూ తిరగడం సబబు కాదు

**రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి**




రాజేంద్ర నగర్,ఏప్రిల్ 10(నేటి శుభోదయ):ప్రతి చిన్న విషయాలపై ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టూ తిరగడం సబబు కాదని జీవితానికి మానసిక ప్రశాంతత కూడా ముఖ్యమని రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం మల్కారం గ్రామంలో రంగారెడ్డి జిల్లా,రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన రవి కాంత్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలు సాధ్యనమైనంతవరకు ప్రతి చిన్న విషయాన్ని కేసుల దాకా లాగొద్దని సూచించారు.ఉచిత న్యాయ సలహాలు,సూచనలకు రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించాలన్నారు.సంస్థ సూచనలను పాటించి సరైన నిర్ణయాలను తీసుకోవాలని తెలిపారు.స్థానిక సీఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..

సివిల్ తగాదాలకు న్యాయస్థానాలను ఆశ్రయించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.ప్రయాణ సమయంలో మనం తీసుకునే జాగ్రత్తలే మనకు శ్రీరామరక్ష అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి రెడ్డి,సర్పంచ్ రోహిత్ కుమార్ డాక్టర్లు దివ్యశ్రీ,సుమిత్ర,రాజేంద్రనగర్ బారాసోసియేషన్ కార్యదర్శి నరసింహ చారి,రాజేందర్ రెడ్డి,నరేష్ గౌడ్,సంజీవ బాల్రెడ్డి,విద్యార్థులు, పాల్గొన్నారు.

## గణేశ్వరం అంగన్వాడిలో పోషణ్ పక్వాడ ఘన నిర్వహణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: గణేశ్వరం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, తల్లులు, అంగన్వాడి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ వారోత్సవాలను నిర్వహిస్తూ, పిల్లల ఆరోగ్యం ,అభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నారు.పిల్లలు పుట్టిన మొదటి ఆరేళ్లలో వారి మెదడు అభివృద్ధి అత్యంత కీలకమని, ఈ దశలో సరైన పోషకాహారం అవసరమని కార్యక్రమంలో వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తూ, పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా తల్లులకు పలు సూచనలు చేశారు. పిల్లలకు పోషకాహారం అందించడం మాత్రమే కాకుండా, ఆటపాటల ద్వారా వారి మానసిక అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అలాగే తల్లులు కూడా సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని అవగాహన కల్పించారు.ప్రధానోపాధ్యాయులు ఎస్.కే. రఫిక్ పాషా, ఎల్. గోపాల్ రావు, ఎన్. వెంకటేశ్వరావు, ఏ. విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో అందించే ఆహారాన్ని పిల్లలకు అందించి, వారిని క్రమంగా కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కౌశల్, రాధా, సోమిలి, ప్రియాంక, వంట ఏజెన్సీ సిబ్బంది నాగమణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## తెలుగు జాతి గుండె చప్పుడు ఎన్టీయార్

**– టీడీపీ జిల్లా పూర్వ కార్యదర్శి కేతినేని హరీష్**

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: దివంగత నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండె చప్పుడని,ఎన్టీయార్ అనే మూడక్షరాలు ప్రజల గుండెల్లో చెరిగిపోని శాశ్వత ముద్రగా స్థిరపడి పోయాయని తెలుగుదేశం జిల్లా పూర్వ కార్యదర్శి కేతినేని హరీష్ అన్నారు.శుక్రవారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రముఖ విద్యావేత్త దామా వెంకటేశ్వరరావు అధ్యక్షతన మొగిలి ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో జై ఎన్టీయార్ జయహో బాలయ్య కార్యక్రమం జరిగింది.ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న ఎన్టీయార్ చిత్రజగత్తులో మకుటంలేని మహారాజులా వెలుగొందారని,ఆయన వారసునిగా నటసింహం బాలకృష్ణ తండ్రికి తగిన తనయునిగా నిరూపించుకున్నారని తెలిపారు.

## తెలంగాణ కొత్త డీజీపీగా సి.వి. ఆనంద్

**– త్వరలోనే అధికారిక ఉత్తర్వులు**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ప్రస్తుతం ఇన్‌చార్జ్ డీజీపీగా ఉన్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయ నుండటంతో, 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్ తదుపరి డీజీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. యుపిఎస్ సి సిఫార్సు చేసిన ముగ్గురు అధికారుల ప్యానెల్‌లో సి.వి. ఆనంద్, వినాయక ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి. సీనియారిటీ, రాష్ట్రంలో సుదీర్ఘ అనుభవం దృష్ట్యా సి.వి. ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ నెల 14వ తేదీ తర్వాత అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

## అంగన్వాడి కేంద్రానికి త్రాగునీరు ఏర్పాటు వార్డులో అన్ని సదుపాయాలు కల్పిస్తాం

**వార్డు ప్రజలు సహకరించండి కౌన్సిలర్లు**



వైరా నేటి శుభోదయ: వైరాలోని మున్సిపల్ పరిధి లోని 20 వ వార్డులో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మీ శ్యామ్ బాబు ఆధ్వర్యం లో ఎన్నో ఏళ్లుగా ఈత్రాగునీరు లేక ఇబ్బంది పడుతున 20వార్డ్ లొ ఉన్న అంగన్వాడీ కేంద్రానికి మిషన్ భగీరథ ద్వారా వాటర్ పైపు లైన్ ను ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణ హాజరై వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి మంచి నీరు ఇవ్వటం శుభ పరిమాణం అని తెలియ చేశారు ఈ వార్డు అభివృద్ధికి అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఇదే వార్డులో అన్ని మూలిక సదుపాయాలు అందిస్తామని మున్సిపల్ చట్టం ప్రకారం ప్రజలు కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని తద్వారా వార్డు అభివృద్ధి చేసుకోవడంలో ఈ వార్డు ముందు ఉండాలని ఆకాంక్షించారు రెండు నెలల కాలంగా వార్డు కౌన్సిలర్ అనేక పెండింగ్లో ఉన్న రహదారులను రోడ్లను కరెంటు లైన్లను పునరుద్ధించడం మీ ప్రజలకు శుభపరిణామని ఏ సమస్య వచ్చినా సకాలంలో స్పందించే వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబులను సంప్రదించి వ రి ష్ క రి ం చ ు కో వా ల ని సూచించారు ప్రతి వార్డులో తడి చెత్త పొడి చెత్త కాలవలో వేయకుండా మున్సిపాలిటీ కి చెందిన ట్రాక్టర్లు వేయాలని తెలిపారు అనునిత్యం ప్రజలతో మమేకమవుతూ వార్డు సమస్యలు పరిష్కారమే దిశగా పనిచేస్తున్న వార్డు కౌన్సిలర్లను ఎల్లవేళలా గుర్తుంచుకొని వారితో పాటుగా మున్సిపల్ కార్మికులను కూడా గుర్తించి అవార్డులు కూడా అందించటానికి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఆలోచన ఉన్నారని అని తెలిపారు అదేవిధంగా 20 వార్డుల్లో సేవలందించిన వారికి కూడా గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమం లో వార్డ్ కాంగ్రెస్ నాయకులు భిక్యా, నాగేశ్వర రావు,రహీం(పండు,) దుర్గా,ఖాజా, మున్సిపాలిటీ సిబ్బంది వెంకటి, కన్నయ్య పాల్గొనటం జరిగింది.



## జిజిహెచ్ లో మాతా శిశు విభాగంలో సురక్షిత మాతృత్వ దినోత్సవం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 10 నేటి శుభోదయ :ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతా శిశు విభాగంలో సురక్షిత మాతృత్వ దినోత్సవం జరిపినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని గర్భిణీ సమయంలో వైద్యుని చేత నాలుగుసార్లు పరీక్షలు చేయించుకోవాలని,ప్రసార ప్రణాళికను ముందే చేసుకుని ఈడిడి కంటే వారం రోజుల ముందే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి హై రిస్క్ కనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని అన్నారు.ప్రసవానంతరం తల్లిపాల ప్రాముఖ్యత టీకాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివరించాలన్నారు.పాలిచ్చే తల్లులను 42 రోజుల వరకు,శిశువులను సంవత్సరం వరకు ఎటువంటి మాతా శిశు మరణం జరగకుండా పర్యవేక్షించాలన్నారు.ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి ప్రణాళిక కనుగుణంగా గర్భిణీ స్త్రీలను బాలింతలను తప్పకుండా కలిసి వారికి పోషకాహారం పై,వ్యాధి నిరోధక టీకాలపై,వ్యక్తిగత పరిశుభ్రత పై వివరించాలన్నారు.బాన్సువాడ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు చక్కని నాటిక ప్రదర్శించి గర్భిణీ స్త్రీ నమోదు గర్భిణీ సమయంలో జాగ్రత్తలు పోషకాహారము ప్రసా ప్రణాళిక మొదలగు అంశాలపై నాటిక ప్రదర్శించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్డెంట్ శ్రీనివాసరావు,జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ ప్రసాద్,మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతిరావు,ఏసీపి,గైనకాలజీ హెచ్ఓడి అరుణ రేఖ,గైనకాలజిస్టు రోహిణి,ఇందు,పిఓఎంసిహెచ్ శ్వేత,పిసిపిఎన్డిటి సుప్రియ,శిఖర,నర్సింగ్ సూపర్డెంట్ చంద్రకళ, బాన్సువాడ నరసింహం,కళాశాల విద్యార్థినిలు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదు

**: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార**

**– అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**– వైద్యం, విద్యలో పేదలకు ప్రభుత్వ పూర్తి భరోసా**

**– 27 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులు**


**– నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ముందుగా నేలకొండపల్లిలో 34 లక్షలతో చేపట్టిన సింగారెడ్డిపాలెం టి.జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాల భవన మరమ్మతు, మౌళిక వసతి పనులకు, నాచేపల్లి గ్రామం ఎస్సీకాలనీలో 23 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనెలతో ఉన్న ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా పేదలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల సంక్షేమం కోసం ఎటువంటి రాజీ లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని మంత్రి తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. గత 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తూ నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యానికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. నాచేపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో 23 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ప్రజల ఆశీస్సులతో వచ్చిన ప్రభుత్వం గత 2 సంవత్సరాలు 3 నెలల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నాచేపల్లి గ్రామంలో 2 కోట్ల 69 లక్షలతో సంక్షేమ పనులు చేపట్టామని చెప్పారు. రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతు భరోసా అమలు, 25 లక్షల మందికి 2 లక్షలవరకు రుణమాఫీ చేశామని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్న బియ్యంకు బోనస్ ఇచ్చినట్టు వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థిక సహాయం జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# విశిష్ట అతిధులుగా ఖమ్మం కళా పరిషత్ అధ్యక్షులు



నాగబత్తిని రవి,వైరా కమ్మ మహాజన సేవా సమితి అధ్యక్షులు కట్టా కృష్ణార్జునరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు రావూరి సైదులు,వ్యాపార వేత్త కొమ్మినేని వాసుదేవరావు,అన్నా క్యాంటిన్ నిర్వాహకులు నల్లమల రంజిత్ పాల్గొనగా ఆత్మీయ అతిధులుగా రిటైర్డ్ ప్రభుత్వ సర్వేయర్ బండి వీరయ్య,ఓంశ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సర్వీసెస్ ఎండీ దుగ్గిరాల రామకృష్ణ,ఆధ్యాత్మిక గురువు సెలువోజు చంద్రమౌళి,విశ్రాంత అధ్యాపకులు తాతా రాఘవయ్య,అభినవ ఎన్టీయార్ కూతురు కృష్ణమూర్తి తదితరులు హాజరై ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. కార్యక్రమాన్ని మొగిలి ఎంటర్టైన్మెంట్స్ అధినేత మొగిలి గుణకర్ పర్యవేక్షించారు.

### – అలరించిన 'డూప్'ల అభినయం

సీనియర్ ఎన్టీయార్ వేషధారణలో అభినయించిన కళాకారుడు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఎన్టీయార్ హావభావాలను వ్యక్తపరుస్తూ పలికిన డైలాగులకు విశేష స్పందన లభించింది.



అదేవిధంగా హీరో బాలకృష్ణ వేషధారి ఆయన మార్క్ పంచ్ డైలాగులు,నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి డూప్ ల అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### – సేద తీర్చిన సినీ స్వరవల్లరి

వేసవి వేడుక నుంచి ఉపశమనం కలిగించింది గాయకులు ప్రదర్శించిన సినీ స్వరవల్లరి. గాయకులు వీవీరెడ్డి,ఆకుల గణపతిరాజు,కావేరి రామారావు, లక్ష్మీనారాయణ, ఎం.నాగభూషణం, లక్ష్మణ్ మోజీ,బిక్షం, స్వప్న,కీర్తి, స్నేహ, చైతన్య ఆలపించిన సినీ గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్గనైజర్ భక్తి గీతాల గాయకుడు నాగసాయి,న్యాయవాది గరికె సంపత్ కుమార్,కమేడియన్ జల్లేపల్లి రమేష్ ,దర్శకులు రవి తోప్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై కాన్వాయ్ ఆపి, హమాలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి

**బుద్దారం వద్ద మానవీయత చాటుకున్న మంత్రి**

**క్యాన్సర్ బాధితుడికి అండగా ఉంటానని భరోసా**



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తనలోని మానవీయ కోణాన్ని మరోసారి చాటుకున్నారు. ఆపదలో ఉన్నామన్న సామాన్యుడికి 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి మండల పర్యటన నిమిత్తం వెళ్ళి ఖమ్మం తిరిగి వస్తున్న మంత్రి బుద్దారం గ్రామం సమీపంలో రోడ్డుపై ధాన్యం తూకం వేస్తున్న హమాలీలను చూసి తన వాహనాన్ని ఆపారు.

### – ఆత్మీయ పలకరింపు

ప్రొటోకాల్ ఆడంబరాలు పక్కన పెట్టి నేరుగా హమాలీల వద్దకు వెళ్లిన మంత్రి వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. "పనులు ఎలా జరుగుతున్నాయి? ఆదాయం సరిపోతుందా? ఇంట్లో అందరూ క్షేమమేనా?" అంటూ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. మంత్రి స్వయంగా తమ వద్దకు వచ్చి పలకరించడంతో హమాలీలు ఆనందానికి లోనయ్యారు.

### – నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందిస్తాం

ఈ సంభాషణలో భాగంగా ఓ హమాలీ తన సోదరుడు క్యాన్సర్‌తో పోరాడుతున్నాడని, వైద్యం చేయించుకోలేక అవస్థలు పడుతున్నామని తన ఆవేదనను మంత్రికి విన్నవించుకున్నాడు. ఆ మాట విన్న వెంటనే చలించిన మంత్రి "క్యాన్సర్ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందేలా చూస్తానని" హామీ ఇచ్చారు. వైద్యానికి అయ్యే ఖర్చుల విషయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

### – ప్రజానాయకుడంటే ఇలాగే ఉండాలి

క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకుని, తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి తీరుపై హమాలీలు, స్థానికులు ప్రశంసల జల్లు కురిపించారు. సామాన్యుడి కష్టాన్ని గుర్తించే నాయకుడు ఉండటం తమ అదృష్టమని వారు హర్షం వ్యక్తం చేశారు.



# కేసీఆర్ ఫోన్, పరుగులు పెట్టిన ఆఫీసర్లు

ఎర్రవల్లి, హైదరాబాద్, నేటి శుభోదయ ::ఆయన అధికారంలో లేకపోవచ్చు, కానీ ఆయన మాటకు ఉన్న పవర్ మాత్రం తగ్గలేదని మరోసారి నిరూపితమైంది. గులాబీ దళపతి, మాజీ సీఎం కేసీఆర్ ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.పనులు పరుగులు పెడతాయని సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ సాక్షిగా తేలిపోయింది. "సారు ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు" అని విమర్శించే ప్రత్యర్థులకు, "ఆయన ఎక్కడున్నా శాసించగలరు" అని కేసీఆర్ తన స్టైల్‌లో సమాధానమిచ్చారు.సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని కొట్యాల, అల్లీనగర్, అడవి మజీద్, క్షీరసాగర్ వంటి గ్రామాల్లో వందలాది ఎకరాల పంట పొలాలు నీరు లేక కళ్లముందే ఎండిపోతున్నాయి. కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి, ఆలేరు కాలువలకు నీటిని వదులుతున్నా తమ గ్రామాల కాలువలకు మాత్రం నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, విసిగిపోయిన రైతులు డీసీసీబీ మాజీ డైరెక్టర్ అంజిరెడ్డిని ఆశ్రయించారు.

### – సీన్ లోకి ఎంట్రీ ఇచ్చిన 'ఎర్రవల్లి' బాస్

రైతుల కష్టాన్ని విన్న అంజిరెడ్డి నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కేసీఆర్‌ను కలిశారు. ఎండిపోతున్న పంటల ఫోటోలను చూసిన కేసీఆర్, క్షణం కూడా ఆలస్యం చేయకుండా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేశారు. "రైతు కంట కన్నీరు రాకూడదు. పంటలు ఎండిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నారు వెంటనే నీటిని విడుదల చేయండి" అంటూ తనదైన శైలిలో సూచించారు.



### – హుటాహుటిన పరుగులు పెట్టిన యంత్రాంగం

ఆశ్చర్యకరంగా కేసీఆర్ ఫోన్ చేసిన కాసేపటికే అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది. అప్పటివరకు సవాలక్ష కారణాలు చెప్పిన అధికారులు, మాజీ సీఎం ఆదేశాలతో వెంటనే అలర్ట్ అయ్యారు. హుటాహుటిన కొండపోచమ్మ సాగర్ నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు. కాలువల్లో నీరు ఉరకలెత్తుతుంటే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.

### – సోషల్ మీడియాలో వైరల్

ఈ ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అధికారంలో లేకపోయినా కేసీఆర్ ఒక ఫోన్ కాల్‌తో యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "సీఎం సీటులో ఉన్నా లేకున్నా కేసీఆర్ క్రేజ్ వేరు" అంటూ ఆయన అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఫామ్ హౌస్ నుంచే పాలనను శాసించగల సత్తా ఆయనకు ఉందని ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. తమ పంటలను కాపాడిన కేసీఆర్‌కు ఆయా గ్రామాల రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.